VC NEWS
# వేగుచుక్క
పీడిత ప్రజల గొంతుక...
TELUGU DAILY NEWS
www.veguchukkanews.com
నిజామాబాద్ ఆదివారం 11 మే 2025
వెల: రూ.3/- పేజీలు : 4 సంపుటి:02 సంచిక: 293
PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

## ఇరు దేశాలు కాల్పుల విరమణకు అంగీకారం




న్యూఢిల్లీ: దెబ్బకు దిమ్మ తిరిగింది. నడ్డి విరిగి..నడవలేని పరిస్థితుల్లో పాకిస్తాప్ కాళ్లబేరానికి వచ్చింది. నేరుగా భారత్ కాళ్లనే పట్టుకున్నా...కాదనడంతో అమెరికాను ఆశ్రయించింది. చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో చెప్పించింది.ఐదు రోజుల్లోనే పాక్ ఇక ముందుకు అడుగు వేయలేని దుస్థితికి చేరింది. భారత రక్షణ దళాల దెబ్బకు పాక్ కోలుకోలేని దెబ్బతింది. ఇక యుద్ధంకాదుకదా...భారత సైన్యం ముందు నిలబడలేని దుస్థితికి వచ్చింది. ఈ క్రమంలో యుద్ధం వద్దంటూ కాళ్లావేళ్లా పడింది. మరోవైపు ప్రతీ ఉగ్రదాడిని యుద్ధచర్యగానే పరిగణిస్తామని శనివారం భారత్ చేసిన ప్రటకనతో వణికిపోయింది. మరోవైపు బలూచీస్థాన్ స్వతంత్రం ప్రకటించకుంది. ఈ క్రమంలో భారత్‌తో తలపడలేని పరిస్థితిలో చేతులెత్తేసింది. ఇప్పటికే చేయాల్సిన నష్టం చేసిన భారత్ కూడా ...కాల్పుల విరమణకు సరేనంది. అయితే..షరతలు వర్తిస్తాయని తేల్చిచెప్పేసింది. ఈ క్రమంలో విదేశాంగ మంత్రి జై శంకర్ కాల్పుల విరమణ ప్రకటిస్తూ ట్వీట్ చేశారు. మొత్తంగా పహల్గామ్ ఊచకోత తరవాత..పివోకెలో ఉగ్ర శిబిరాలపై దాడితో పాక్ దిమ్మతిరిగి మైండ్ బ్లాక్ అయ్యింది. తామేమీ తక్కువ తినలేదని బీరాలకు పోయి యుద్ధానికి కాలు దువ్వింది.



# పాకిస్తాన్ మారో దొంగ దెబ్బ

2లో..

ఉగ్రదాడి ఇక యుద్ధ చర్యే
అందుకు దీటుగా బదులిచ్చేందుకు సిద్ధం
పాక్‌ను హెచ్చరించిన భారత ప్రభుత్వం
పాక్‌పై పూర్తిస్థాయి యుద్ధానికి ఆమోదం
ప్రధాని సమక్షంలో త్రివిధ దళాల సమావేశంలో నిర్ణయం
గత రెండు రోజుల పరిణామాలపై సుదీర్ఘంగా చర్చ
ఉగ్రవాద లాంచ్ ప్యాడ్‌లను ధ్వంసం చేసిన ఆర్మీ
సంధి ప్రేలానలను నమ్మొద్దంటున్న నిపుణులు

**పాక్‌పై పూర్తి స్థాయి యుద్ధానికి మోదీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని సమాచారం. ఇకపై ఏ ఉగ్రదాడినైనా యుద్ధ చర్యగా పరిగణించాలని, అంతే తీవ్ర స్థాయిలో బదులివ్వాలని ప్రధాని దిశానిర్దేశం**

## కాశ్మీర్ ప్రజలకు అండగాఉంటాం

మృతుల కుటుంబాలకు పదిలక్షల పరిహారం కాశ్మీర్ సిఎం ఒమర్ అబ్దుల్లా




2లో..

## అమయాకులను ఊచకోత కోయమని ఇస్లాం చెప్పిందా?



2లో..

ఇస్లాం పేరుతో ఉగ్రవాదాన్ని ఎగదోస్తున్న పాక్
భారత్‌లో మత విద్వేషాలకు పాక్ కుట్ర
పహల్గామ్ దాడికి భారత్ ధీటైన జవాబిస్తోంది
ఉర్దూ జర్నలిస్టుల కార్యక్రమంలో ఓవైసీ హెచ్చరిక



## ప్రధాని ఉన్నతస్థాయి సమావేశం

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ శనివారం అత్యున్నత స్థాయి సమావేశం నిర్వహించారు. ఇందులో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, జాతీయ భద్రతా సలహాదారు అజీత్ డోభాల్, త్రివిధ దళాల అధిపతులు, త్రిదళాధిపతి అనిల్ చౌహాన్ పాల్గొన్నారు. ఉద్రిక్త పరిస్థితులపై చర్చించారు. భవిష్యత్తులో జరిగే ఎలాంటి ఉగ్రదాడినైనా యుద్ధ కవ్వింపుగానే భావిస్తామని భారత్ స్పష్టం చేసింది. దానికి ప్రతిగా దీటుగా స్పందిస్తామని పేర్కొంది.

పాక్ విమానాశ్రయాల ప్రాధికార సంస్థ శనివారం తెల్లవారుజామున 3.15 గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకు తన గగనతలాన్ని మూసివేసింది. సాయంత్రం కాల్పుల విరమణ తర్వాత తెరిచినట్లు ప్రకటించింది.





## జనావాసాలపై దాడులతో రెచ్చగొడుతున్న పాక్

ఢిల్లీ లక్ష్యంగా పాక్ క్షిపణి ప్రయోగం
హతాఫ్-2 మిస్సైల్‌ను అడ్డుకున్న భారత్
హర్యానాలోని సిర్సా వద్ద కూల్చివేత
శ్రీనగర్ ఎయిర్‌పోర్టుపైనా దాడికి యత్నం

2లో..

తాజాగా ఢిల్లీని టార్గెట్ చేసుకున్న పాక్.. శనివారం ఫతా 2 క్షిపణి ప్రయోగించింది. అయితే.. ఫతా 2 క్షిపణిని భారతదళాలు కూల్చేసాయి. హర్యానాలోని సిర్సా సమీపంలో భారత వైమానిక రక్షణ దళాలు ఆ క్షిపణిని అడ్డుకుని ధ్వంసం చేసినట్లు సమాచారం.




# 72వ మిస్ వరల్డ్ పోటీలకు ఘనంగా శ్రీకారం

హైదరాబాద్:అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్న ప్రపంచ సుందరి పోటీలు శనివారం సాయంత్రం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. హైదరాబాద్‌లోని గచ్చిబౌలి ఇండోర్ స్టేడియం మిస్ వరల్డ్ 72వ పోటీల ఆరంభ వేడుకలకు వేదికైంది. తెలుగు రాష్ట్రాల చరిత్రలో ఈ పోటీలు నిర్వహించడం ఇదే ప్రప్రథమం. వేడుకలను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. 'హైదరాబాద్‌కు స్వాగతం, సుస్వాగతం' అంటూ నిర్వాహకులు అచ్చ తెలుగులో పలకరించారు. రామాచారి శిష్యబృందంలోని 50 మంది గాయనీగాయకులు అందెశ్రీ రచించిన రాష్ట్ర గేయం "జయజయహే తెలంగాణ జననీ జయకేతనం" ఆలపించారు. ప్రారంభ వేడుక తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల మేళవింపుగా సాగింది. ప్రపంచదేశాలకు మన కళల్ని అద్భుతంగా పరిచయం చేసింది.గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో శనివారం జరిగిన మిస్‌వరల్డ్ పోటీల ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్‌రెడ్డి. చిత్రంలో ఆంత్రప్రెన్యూర్ సుధారెడ్డి, తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి జితేందర్‌రెడ్డి, మిస్‌వరల్డ్ క్రిస్టినా, సీఈవో జూలియా మోర్లే, మంత్రి జూపల్లి కృష్ణారావు, సీఎస్ రామకృష్ణారావు, డీజీపీ జితేందర్

రౌండ్ల వారీగా వచ్చిన అందాల భామలుతెలంగాణ జానపద నృత్యాలతో నాలుగు ఖండాలకు చెందిన పోటీదారులను పరిచయం చేయడం వీక్షకులకు సరికొత్త అనుభూతినిచ్చింది. కొమ్ముకోయ కళాకారులు లాటిన్ అమెరికా దేశాల పోటీదారులకు ఆహ్వానం పలికారు. తొలుత అర్జెంటీనా కంటెస్టెంట్ ర్యాంప్‌పైకి వచ్చారు. అనంతరం గోండు తెగకు చెందిన గుస్సాడి నృత్యంతో ఆఫ్రికా ఖండంలోని దేశాల పోటీదారును ఆహ్వానించారు. లంబాడీ-డప్పులు ప్రదర్శన విదేశీయులను అమితంగా ఆకట్టుకుంది. వీరు యూరోపియన్ దేశ పోటీదారులకు స్వాగతం పలికారు. ఒగ్గుడోలు కళాకారుల వేషధారణ, ప్రదర్శన ఆకట్టుకుంది. జాతీయ జెండాను చేతబూని కళాకారులు అద్భుత ప్రదర్శన ఇచ్చారు. వీరు ఆసియా ఖండంలోని పోటీదారులను స్వాగతించారు.



ప్రపంచవ్యాప్తంగా 110 దేశాల నుంచి హాజరు
వేడుకలను ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
250 మంది కళాకారులతో కనులపండువగా పేరిణి నృత్యం
ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన మిస్ వరల్డ్ క్రిస్టినా పిజ్కోవా
తెలంగాణ సాంస్కృతిక వైభవం
కళ్లకు కట్టేలా ప్రదర్శనలు
ర్యాంప్‌పై తళుక్కున మెరిసిన సుందరీమణులు

### శాంతి, ఐక్యత సందేశం

సరిహద్దుల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నా.. హైదరాబాద్‌లో

మిస్ వరల్డ్ ప్రారంభ వేడుకలు వైభవంగా, ప్రశాంతంగా జరిగాయి. 110 దేశాల అందాలభామలతోపాటు విదేశీ అతిథులకు తెలంగాణ ప్రభుత్వం మంచి ఆతిథ్యంతోపాటు, కట్టుదిట్టమైన

భద్రతా ఏర్పాట్లు చేసింది. ప్రపంచవ్యాప్తంగా ఈ వేడుకలను కోట్ల మంది తిలకించారు. ప్రపంచ శాంతికి, ఐక్యతకు మిస్ వరల్డ్ పోటీలు కూడా పాటుపడతాయని నిర్వాహకులు ప్రకటించారు.

వేగుచుక్క

## అమయాకులను ఊచకోత కోయమని ఇస్లాం చెప్పిందా?

న్యూఢిల్లీ: పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడి తర్వాత భారతదేశ వ్యాప్తంగా పాకిస్తాన్‌పై ఆగ్రహ జ్వాలలు వెల్లువెత్తున్నాయి. ఈ క్రమంలోనే భారత్.. ఆపరేషన్ సిందూర్‌ని చేపట్టి పాక్‌లో ఉన్న ఉగ్రవాద స్థావరాలపై దాడి చేసింది. దీంతో ఇరు దేశాల మధ్య యుద్ధ వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో పాకిస్తాన్‌పై ఎంఐఎం ఎంపి అసదుద్దీన్ ఓవైసీ తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. ఇస్లాం పేరుతో పాక్ ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తోందని ఆయన మండిపడ్డారు. బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్‌లో తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఉర్దూ జర్నలిస్ట్ అవార్డుల ప్రదానోత్సవం కార్యక్రమంలో ఒవైసీ పాల్గొన్నారు.భారతను మతప్రాతిపదికన విభజించాలని పాక్ ప్రయత్నిస్తోందని అన్నారు. భారత్‌లో 23 కోట్ల మందికిపైగా ముస్లిలు ఉంటున్నారని.. హిందూ, ముస్లిం మధ్య ఘర్షణను పాక్ కోరుకుంటుందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ద్విజాతి సిద్ధాంతాన్ని మా పూర్వీకులు తిరస్కరించారని ఓవైసీ అన్నారు. ద్విజాతి సిద్ధాంతంపై ఏర్పడిన పాకిస్తాన్.. ఆఫ్ఘనిస్థాన్‌పై ఎందుకు దాడి చేస్తోంది, ఇరాన్ సరిహద్దుల్లో ఎందుకు బాంబులు వేస్తోందని, ఆఫ్ఘన్లు, ఇరానియన్లు ముస్లిలు కాదా? అని ఆయన ప్రశ్నించారు. పాకిస్తాన్ మాటిమాటికి మజాక్ చేస్తోందని, పాకిస్తాన్ దాడి చేస్తే భారత్ వెనక్కి తగ్గదని ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ అన్నారు. అమాయకులను, చిన్న పిల్లలను చంపమని ఇస్లాం చెప్పలేదన్నారు. భారత్‌లోని హిందువులు, ముస్లిం మధ్య విద్వేషాలు సృష్టించేందుకు పాకిస్తాన్ ప్రయత్నిస్తోందని, భారత ముస్లిలు దేశం కోసం ప్రాణాలు ఇవ్వడానికి కూడా సిద్ధంగా ఉన్నారని అసదుద్దీన్ ఒవైసీ పేర్కొన్నారు.ఇస్లాం పేరుతో పాకిస్తాన్ మారణహోమం సృష్టిస్తోందని, పహల్గామ్‌లో అతికిరాతకంగా అమాయక ప్రజలను హతమార్చిందని విమర్శించారు. అందుకు ప్రతీకారంగా ఆపరేషన్ సిందూర్‌తో భారత సైనికులు సరైన సమాధానం ఇస్తున్నారని, పాక్ భారీ మూల్యం చెల్లించక తప్పదని అన్నారు. దేవుడి దయ వల్లే మనమందరం భారత్‌లో జన్మించామని, పవిత్ర మాసంలో చిన్నపిల్లలు, అమాయకులను చంపే పాక్‌కు ఇస్లాం పేరు పలికే అర్హత లేదని అన్నారు. మాయకులను, చిన్నపిల్లలను చంపాలని ఇస్లాం చెప్పలేదని, ఇస్లాం పేరుతో పాక్ అసత్య ప్రచారం చేస్తోందని మండి పడ్డారు. పాక్ దాడులపై భారత్ వెనక్కి తగ్గేది లేదని, భారత ముస్లింలు దేశం కోసం ప్రాణాలు అర్పిస్తారని అన్నారు. పాకిస్తాన్ ఆర్మీ మనదేశంలోని సామాన్యులను టార్గెట్ చేస్తూ దాడులకు పాల్పడుతోందని, దానికి తగిన మూల్యం చెల్లించుకుంటుందని ఒవైసీ అన్నారు. భారత జవానులకు మద్దతుగా మనమందరం ఉండాలని అసదుద్దీన్ ఒవైసీ పేర్కొన్నారు. చచ్చే వరకు భారత భూమి కోసమే బ్రతకాలని విమానంలో అయ్యారు. ఈభూమ్మీద పుట్టడం మన అదృష్టమని అన్నారు. పాకిస్తాన్ ఆర్మీ జనాలను టార్గెట్ చేస్తూ దాడులకు పాల్పడుతుందని, దానికి తగిన మూల్యం చెల్లించుకుంటుందని ఎంపీ అన్నారు. పాకిస్తాన్ దాడి చేస్తే భారత్ ఏమాత్రం వెనక్కి తగ్గదు. ఇస్లాం పేరుతో పాకిస్తాన్ మారణహోమం సృష్టిస్తుంది. అమాయకులను, చిన్న పిల్లలను చంపే పాకిస్తాన్‌కు ఇస్లాం పేరు పలికే అర్హత లేదు. అమ్మ కడుపులో నుండి ఈ భూమిపై పడినప్పుడు.. చచ్చే వరకు ఈ భూమి కోసమే బ్రతకాలి' అని ఎంఐఎం పార్టీ అధినేత అసదుద్దీన్ ఒవైసీ అన్నారు.

# పాకిస్తాన్ మారో దొంగ దెబ్బ

న్యూఢిల్లీ: పాకిస్తాన్‌కు భారత్ సీరియస్ వార్నింగ్ ఇచ్చింది. ఇకపై ఏ ఉగ్రదాడినైనా యుద్ధ చర్యగా పరిగణిస్తామని హెచ్చరించింది. పాకిస్థాన్ రెచ్చిపోతే అంతకు మించి ప్రతిదాడితో విరుచుకుపడాలని నిర్ణయించింది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన త్రివిధ దళాధిపతులతో జరిపిన అత్యున్నత స్థాయి సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. పాక్‌పై పూర్తి స్థాయి యుద్ధానికి మోదీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని సమాచారం. ఇకపై ఏ ఉగ్రదాడినైనా యుద్ధ చర్యగా పరిగణించాలని, అంతే తీవ్ర స్థాయిలో బదులివ్వాలని ప్రధాని దిశానిర్దేశం చేశారని తెలిసింది. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోబాల్ ఈ కీలక సమావేశంలో పాల్గొన్నారు. భారత్‌లో 26 లొకేషన్లపై పాక్ డ్రోన్ దాడులకు ప్రతిగా శనివారం తెల్లవారు జామున నాలుగు పాక్ ఎయిర్‌బేస్‌లపై భారత్ దాడులు చేసింది. ఈ పరిణామాల నేపథ్యంలో మోదీ ఈ సమావేశం నిర్వహించారు. దేశ భద్రతా విషయంలో మరింత కఠిన వైఖరి ప్రదర్శించాలని సమావేశంలో కీలక నిర్ణయం తీసుకున్నట్టు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. భారత ప్రయోజనాలను దెబ్బతీసేలా భవిష్యత్తులో ఎలాంటి ఉగ్రవాద చర్యలకు పాల్పడినా దానిని యుద్ధ చర్యగా పరిగణించాలని సమావేశంలో కీలక నిర్ణయం తీసుకున్నట్టు ఆ వర్గాలు వెల్లడించాయి. దీంతో ఇకపై ఉగ్రవాద చర్యలను కేవలం అంతర్గతా భద్రతా చర్యలుగానే పరిగణించలేమని, ప్రతిస్పందన అత్యంత భీకరంగా ఉంటుందనే ప్రత్యక్ష హెచ్చరిక సందేశాన్ని భారత్ ఇచ్చినట్లయింది. భారత్-పాక్‌ల మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్న వేళ ఈ కీలక పరిణామం చోటు-చేసుకుంది. భారత్‌లోని సరిహద్దు రాష్ట్రాలపై పాకిస్థాన్ డ్రోన్లు, క్షిపణులతో వరుసగా దాడులకు పాల్పడుతోంది. విమానాశ్రయాలు, సామాన్య పౌరులే లక్ష్యంగా దాయాది ఈ చర్యలకు దిగుతోంది. ఈ నేపథ్యంలో తాజా పరిస్థితులపై ప్రధాని మోదీ ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తున్నారు. ఇదిలావుంటే గత రెండు రోజులుగా జమ్మూకశ్మీర్, పంజాబ్‌లోని ప్రాంతాల్లో పాకిస్థాన్ చేసిన డ్రోన్ల దాడులను భారత ఆర్మీ సమర్థంగా ఎదుర్కొంది. ఆ దాడులకు ప్రతిస్పందనగా భారత ఆర్మీ ఉగ్రవాద లాంచ్ ప్యాడ్‌లపై ఎటాక్ చేసి ధ్వంసం చేసింది. దానికి సంబంధించిన వీడియోను ఇండియన్ ఆర్మీ తన సోషల్ మీడియా ఖాతాలో పోస్టు చేసింది. భారత సరిహద్దుకు దగ్గరగా ఉన్న ఉగ్రవాద లాంచ్‌ప్యాడ్‌ల నుంచి గతంలో భారత పౌరులు, భద్రతా దళాలపై దాడులకు ప్రణాళికలు రూపొందించారు. ఇక్కడి నుంచి దాడులు కూడా చేశారు. భారత సైన్యం సత్వరమే స్పందించి ఉగ్రవాద స్థావరాలపై దాడి చేసింది. ఇప్పుడు లాంచ్‌ప్యాడ్‌ను ధ్వంసం చేయడంతో వారి మౌలిక సదుపాయాలు, సామర్థ్యాలకు భారీ దెబ్బ తగిలిందని పోస్టులో భారత ఆర్మీ తెలిపింది. ఇకపోతే పాకిస్థాన్ కావాలనే భారత్‌ను రెచ్చగొడుతోందని, యుద్ధానికి పురిగొల్పుతోందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఒకవేళ ద్వైపాక్షిక చర్చలు, వెనక్కి తగ్గుతామని ప్రకటించినా ఆ దేశాన్ని అంత సులువుగా నమ్మకూడదని అంటున్నారు. గతానుభవాలే ఇందుకు నిదర్శనమిన చెబుతున్నారు. భారత్‌తో పూర్తిస్థాయి యుద్ధానికి కాలు దువ్వితే పాక్ ఆక్రమిత కశ్మీర్, బలోచిస్థాన్ వంటివి కోల్పోవాల్సి వస్తుందని బయం కూడా పాక్‌లో ఉందంటున్నారు. పహల్గాంలో పర్యాటకానికి వచ్చిన వారిని మతం అడిగి మరీ పాకిస్థాన్ ఉగ్రవాదులు దాడికి పాల్పడ్డాక దానికి ప్రతిగా భారత్ 'ఆపరేషన్ సిందూర్' చేపట్టింది. భారత్ కేవలం పాక్ ఉగ్రస్థావరాల మీదే దాడికి పాల్పడింది. మిలటరీ, పౌరుల జోలికి పోలేదు. భారత్ తనంతట తానుగా యుద్ధాన్ని కోరుకోవడం లేదనడానికి ఇదే నిదర్శనం. పాక్ పరిస్థితి వేరు. ఆర్థికంగా అంతంత మాత్రంగానే ఉన్నా.. భారత్‌ను చూసి ఓర్వలేక కావాలనే కయ్యానికి కాలు దువ్వుతోంది. అక్కడి ప్రజలను, దేశ ఆర్థిక పరిస్థితి గురించి పట్టించుకునే పరిస్థితిలో ఆ దేశం లేదు. అక్కడి మిలటరీదే పైచేయి. ఉగ్రవాదుల్ని ముందు పెట్టి మిలటరీ వెనుకుండి నడిపిస్తోందని వీరు అభిప్రాయపడ్డారు. భారత్ తమపై చేస్తున్న సైనిక దాడిని ఇక్కడితో ఆపితే తాము కూడా ఉద్రిక్తతలు తగ్గించడానికి చర్యలు తీసుకుంటామని పాక్ విదేశాంగ శాఖ మంత్రి చేస్తున్న వ్యాఖ్యలను నమ్మరాదనికూడా వీరు హెచ్చరిస్తున్నారు. ఇలా చెబుతూనే మరోవైపు తమ సైన్యాన్ని సరిహద్దులవైపు నడిపిస్తోంది. మన దృష్టి మరల్చేందుకు పాక్ ఇలాంటి కుయుక్తులను పన్నుతుందని, పాక్ ఎప్పుడు ఏ మూల నుంచైనా దాడి చేసే అవకాశం ఉందని గుర్తుంచాలని అన్నారు. పాక్ ఓ వైపు డ్రోన్లను ప్రయోగిస్తోంది. స్కూళ్లు, ప్రార్థనా మందిరాలు, ఆస్పత్రుల మీద దాడులు చేస్తోంది. మనం పాక్ పౌరుల జోలికి పోకపోయినా.. దాయాది దేశం మాత్రం ఉన్మాదంతో ఈ తరహా దాడులకు పాల్పడుతోంది. తమ ఆర్మీ బలమైనదని నిరూపించుకునే ప్రయత్నం చేస్తోందని అన్నారు. ఒకవేళ ప్రస్తుత ఉద్రిక్తత పరిస్థితులను నిజంగా తగ్గించుకోవాలని ఆ దేశం అనుకుంటే పాకిస్థానే వెనక్కి తగ్గాలి కదా అని అన్నారు.

### కొద్ది గంటల్లోనే మళ్లీ..

**శనివారం రాత్రి మళ్లీ కలకలం రేగింది. జమ్మూ కశ్మీర్‌లోని పలు ప్రాంతాల్లో పాకిస్థాన్ డ్రోన్లు కనిపించాయి. దీంతో గగనతల రక్షణ వ్యవస్థల్ని ఉపయోగించి, వాటిని కూల్చేశారు. శ్రీనగర్‌లో పలుచోట్ల పేలుళ్లు చోటుచేసుకున్నాయి. అఖ్నూర్, పింజార్, బారాముల్లా, అనంతనాగ్, బట్వారాలలో పాక్ డ్రోన్లను సైన్యం కూల్చేసింది. కాల్పులేమీ జరగలేదు. కాల్పుల విరమణ అమల్లోకి వచ్చాకా శ్రీనగర్‌లో పేలుడు శబ్దాలు వినిపించడంపట్ల ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ఆగ్రహం వ్యక్తం చేశారు. పాక్ చర్యను తీవ్రంగా ఖండించారు. పాక్ ఉల్లంఘనను కేంద్ర ప్రభుత్వం ధ్రువీకరించింది. ఇది అత్యంత దుర్మార్గమని మండిపడింది. దీనికి పూర్తిగా పాక్‌దే బాధ్యత అని, మన సైన్యం బాధ్యతాయుతంగా స్పందిస్తూ జవాబిస్తోందని పేర్కొంది. పాక్ కూడా పరిస్థితిని సమీక్షించి తగిన తీవ్రతతో, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని హితవు పలికింది. ఇలాంటివాటిని బలంగా తిప్పికొట్టాలని మన సైన్యాన్ని ఆదేశించినట్లు తెలిపింది.**

## జనావాసాలపై దాడులతో రెచ్చగొడుతున్న పాక్

న్యూఢిల్లీ: ఒక పక్క భారత దళాల ధాటికి విలవిలలాడుతున్నప్పటికీ.. పాకిస్థాన్ తన వక్ర బుద్ధి చూపిస్తూనే ఉంది. భారత్ పై మిస్సైళ్లతో దాడికి పాల్పడుతూ రెచ్చగొడుతోంది. జనావాసాలు లక్ష్యంగా దాడులకు పాల్పడుతూ రెచ్చొట్టే చర్యలకు దిగుతోంది. ఢిల్లీ, శ్రీనగర్‌తో పాటు, సరిహద్దు వెంబగి గ్రామాలపై దాడులకు తెగబడుతోంది. ఢిల్లీపై దాడి చేయడమే లక్ష్యంగా చేసిన దాడిని భారత్ సైన్యం ధీటుగా తిప్పికొట్టింది. పాకిస్థాన్ డ్రోన్లను మన సైన్యం ఎప్పటికప్పుడు తిప్పికొడుతున్నా.. మళ్ళీ క్షిపణులు ప్రయోగిస్తోంది. తాజాగా ఢిల్లీని టార్గెట్ చేసుకున్న పాక్.. శనివారం ఫతా 2 క్షిపణి ప్రయోగించింది. అయితే.. ఫతా 2 క్షిపణిని భారతదళాలు కూల్చేసాయి. హర్యానాలోని సిర్సా సమీపంలో భారత వైమానిక రక్షణ దళాలు ఆ క్షిపణిని అడ్డుకుని ధ్వంసం చేసినట్లు సమాచారం. ఫతా 2 క్షిపణి ఉపరితలం నుండి ఉపరితలానికి 400 కిలోమీటర్ల రేంజ్ తో ఉంటుందని తెలుస్తుంది. శనివారం తెల్లవారుజామున, రావల్పిండి లోని నూర్ ఖాన్, పంజాబ్‌లోని చక్వాల్‌లోని మురిద్, షోర్కోట్‌లోని రఫీకితో సహా నాలుగు పాకిస్తాన్ వైమానిక స్థావరాలపై భారత దళాలు దాడి చేసినట్లు సమాచారం. పాకిస్తాన్ వైమానిక స్థావరాలపై దాడి జరిగినట్లు ఆ దేశ డైరెక్టర్ జనరల్ ఇంటర్ సర్వీసెస్ పబ్లిక్ రిలేషన్స్ లెఫ్టినెంట్ జనరల్ అహ్మద్ షరీఫ్ చౌదరి వెల్లడించారు. ఎల్‌ఓసీ వెంబడి 26 డ్రోన్లు కనిపించాయని.. వీటిలో అనుమానిత సాయుధ డ్రోన్లు ఉన్నాయి. బారాముల్లా, శ్రీనగర్, అవంతిపోరా, నగ్రోటా, జమ్మూ, ఫిరోజ్‌పూర్, పఠాన్‌కోట్, ఫాజిల్కా, లాల్‌గఢ్ జట్టా, జైసల్మేర్, బార్మర్, భుజ్, కుర్బెట్ మరియు లఖీ నాలా ఉన్నాయి. విచారకరంగా, ఫిరోజ్‌పూర్‌లోని పలు ప్రాంతాలను లక్ష్యంగా చేసుకుని డ్రోన్ దాడికి పాల్పడ్డట్టు ప్రభుత్వం తెలిపింది.భారత్‌పై క్షిపణులు, డ్రోన్లతో దాడులకు తెగబడుతున్న పాకిస్థాన్ తాజాగా శ్రీనగర్‌లో మరోసారి భారీ పేలుళ్లు సంభవించినట్లు ఆర్మీ అధికారులు పేర్కొన్నారు. శ్రీనగర్ విమానాశ్రయం సమీపంలో ఉదయం 11.45 గంటల ప్రాంతంలో రెండు భారీ పేలుళ్ల శబ్దాలు వినిపించాయని తెలిపారు. ఈ పేలుళ్ల కారణంగా ప్రజలు భయాందోళనకు గురయ్యారని.. విద్యుత్ సరఫరా నిలిచిపోయిందని అన్నారు. పేలుళ్ల శబ్దం వినిపించిన వెంటనే పలు ప్రాంతాల్లో సైరన్లు మోగించి.. ప్రజలను అప్రమత్తం చేశామని పేర్కొన్నారు. అవంతిపురం సమీపంలో ఐదుసార్లు భారీ పేలుడు శబ్దాలు వినిపించినట్లు అధికారులు పేర్కొన్నారు. శ్రీనగర్‌లోని దాల్ సరస్సులో క్షిపణి లాంటి వస్తువు పడినట్లు- గుర్తించామన్నారు.

## పాక్ అరాచకాలకు గట్టిగా సమాధానం చెబుతున్న మోడీ

హైదరాబాద్: పాకిస్తాన్ చేసిన అరాచకాలకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ గట్టిగా సమాధానం చెబుతున్నారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. నరేంద్రమోదీ నాయకత్వంలో పహల్గాంలో జరిగిన ఉగ్రదాడికి గట్టిగా భారత ఆర్మీ జవాబు చెప్పిందని అన్నారు. భారత సైనికులు ధైర్యంతో, సాహసంతో వీరోచితంగా పాకిస్తాన్‌లోని 9 ప్రాంతాల్లో ఉగ్రవాదుల శిక్షణా కేంద్రాలు, ఉగ్రవాదుల ఇండ్లను మట్టు-బెట్టారని చెప్పారు. పాకిస్తాన్ దుశ్చర్యలకు వ్యతిరేకంగా భారత సైన్యం వీరోచితంగా పోరాటం చేస్తోందని అన్నారు. భారతదేశం మీద జరిగిన ఉగ్రవాదుల దాడికి గానూ పాకిస్తాన్ క్షమాపణ చెప్పాల్సింది పోయి.. మన దేశంలోని చాలా ప్రాంతాల్లో, పౌర నివాసాలపై, సైనికులకు సంబంధించిన కేంద్రాలపై దాడులు చేస్తోందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉగ్రవాదుల నిర్మూలన లక్ష్యంగా పోరాటం చేస్తున్న భారత సైనికులకు ఆత్మస్థయిర్యం, శక్తి, విజయం కలగాలని శనివారం బషీర్‌బాగ్ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయంలో భారతదేశానికి మద్దతుగా భక్తులు నినాదలు చేశారు. జై శ్రీ రామ్.. జై రామ్ లక్ష్మణ్ జానకి.. జై బోలో హనుమాన్‌కి.. జై భవానీ.. జై శివాజీ నినాదాలతో ఆలయ పరిసరాలు మార్మోగాయి. దేశ భద్రత కోసం పోరాడుతున్న యోధుల రక్షణకు అమ్మవారి ఆశీర్వాదం కలగాలని కిషన్‌రెడ్డి మొక్కుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారి దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. పహల్గామ్‌లో అమాయకులైన 26 మంది భారత పౌరులను పాకిస్తాన్ ఉగ్రవాదులు అత్యంత కిరాతకంగా కాల్చిచంపారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. చాలా సంవత్సరాలుగా భారతదేశ ఆర్థిక వ్యవస్థను ఛిన్నాభిన్నం చేయాలని పాకిస్తాన్ కుయుక్తులు పన్నుతోందని ధ్వజమెత్తారు. మన దేశ సమగ్రత, సమైక్యతను దెబ్బతీయాలని, దేశ అభివృద్ధిని అడ్డుకోవాలని పాకిస్తాన్ చాలా ప్రయత్నాలు చేస్తోందని అన్నారు. గతంలో భారత సైనికులు, పౌరులను కిరాతకంగా పాకిస్తాన్ ఉగ్రవాదులు హత్యచేశారని మండిపడ్డారు. హైదరాబాద్‌లో కూడా లుంబినీ పార్కు, కోఠిలోని గోకుల్ చాట్, దిల్‌సుఖ్‌నగర్‌లోని సాయిబాబా ఆలయ పరిసరాల్లో పాకిస్తాన్ ఉగ్రవాదులు దాడులు జరిపి చాలామందిని పొట్టనబెట్టు-కున్నారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మన దేశ అమాయకులైన ప్రజలపై పాకిస్తాన్ ఉగ్రవాదులు కాల్పులు జరుపుతున్నారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మండిపడ్డారు. మన దేశంలోని 140 కోట్ల మంది ప్రజలు కులాలు, మతాలు, ప్రాంతాలు, భాషలకు అతీతంగా అందరూ ఏకమై ముక్తకంఠంతో పాకిస్తాన్ దుశ్చర్యలను ఖండిస్తున్నారని చెప్పారు. భారత సైనికులకు అండగా నిలబడ్డారని తెలిపారు. దేశ భద్రత కోసం పోరాటం చేస్తున్న భారత సైనికులకు మద్దతుగా కుల, మత, ప్రాంతాలకు అతీతంగా ప్రతి గ్రామం, మండలం, జిల్లాలోని దేవాలయాల్లో ప్రత్యేక పూజలు, సామూహిక ర్యాలీలు నిర్వహించాలని తెలుగు రాష్ట్రాల ప్రజలకు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు. భారత సైనికులకు మరింత ఆత్మస్థైర్యం కల్పించేలా ప్రజలు సంఘీభావాన్ని తెలియజేయాలని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

## కాశ్మీర్ ప్రజలకు అండగాఉంటాం



శ్రీనగర్: గత రెండు రోజుల నుంచి జమ్మూకశ్మీర్ సరిహద్దు ప్రాంతాలపై పాక్ జరుపుతున్న దాడుల్లో దాదాపు 20మంది పౌరులు మృతి చెందిన విషయం తెలిసిందే. మృతుల కుటుంబాలకు జమ్మూ కశ్మీర్ ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా నష్టపరిహారం ప్రకటించారు. మృతుల కుటుంబాలకు రూ.10 లక్షల చొప్పున పరిహారం అందిస్తామని తెలిపారు. బాధిత కుటుంబాలకు తమ ప్రభుత్వం ఎప్పటికీ మద్దతుగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. పహల్గాం దాడికి ప్రతీకారంగా ఉగ్రస్థావరాలను భారత్ ధ్వంసం చేయడంతో.. పాక్ కూడా సరిహద్దు ప్రాంతాల్లో ప్రతీకార దాడులకు పాల్పడుతోంది. నియంత్రణ రేఖ వెంట పాక్ కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించి దాడులకు తెగబడుతోంది. కశ్మీర్‌లోని శ్రీనగర్, రాజౌరి, పూంఛ్, పఠాన్ కోట్ ప్రాంతాల్లో పాక్ డ్రోన్‌లతో దాడులు చేస్తోంది. ఈ దాడుల్లో జమ్మూకశ్మీర్ ప్రభుత్వ అధికారి రాజ్‌కుమార్ థప్పా సహా దాదాపు 20మంది పౌరులు ప్రాణాలు కోల్పోగా..పదుల సంఖ్యలో గాయపడ్డారు. పౌరులు, ప్రభుత్వ ఉన్నతాధికారి మృతి పట్ల జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ఆవేదన వ్యక్తం చేశారు. ఒక్కరోజు ముందే తాను అధ్యక్షత వహించిన ఆన్‌లైన్ సమావేశంలో రాజ్‌కుమార్ పాల్గొన్నారని.. ఇంతలోనే రాజౌరిలోని ఆయన ఇంటిపై జరిగిన దాడిలో ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని అన్నారు. శనివారం వేకువజామున కూడా భారత్‌పై పాకిస్థాన్ సైన్యం దాడులకు పాల్పడింది. రాత్రి నుంచే సరిహద్దు రాష్ట్రాల్లో కొన్నిచోట్ల బాంబుపేలుళ్లు వినిపించడంతో అధికారులు అప్పటికప్పుడు విద్యుత్తు సరఫరా నిలిపివేసి 'బ్లాకౌట్' పాటించారు. శ్రీనగర్, పఠాన్ కోట్ ప్రాంతాల్లో ఉదయం కూడా పేలుళ్ల శబ్దాలు వచ్చినట్లు- స్థానికులు పేర్కొన్నారు. కాగా పాక్ దాడులను భారత్ సమర్థంగా తిప్పికొట్టింది. సరిహద్దు ప్రాంతాల్లో అధికారులు సైరన్లు మోగిస్తూ ప్రజలను అప్రమత్తం చేశారు. మధ్యాహ్నం 11 గంటల ప్రాంతంలో మరోసారి శ్రీనగర్ ఎయిర్‌పోర్ట్ సమీపంలో భారీగా పేలుళ్లు సంభవించినట్లు- శబ్దాలు వచ్చినట్లు- అధికారులు పేర్కొన్నారు.

## పాక్ కావాలనే రెచ్చగొడుతోంది..

పాకిస్థాన్ కావాలనే భారత్‌ను రెచ్చగొడుతోందని, యుద్ధానికి పురిగొల్పుతోందని ఆర్మీ రిటైర్డ్ లెఫ్టినెంట్ జనరల్ ఏఆర్కే రెడ్డి అన్నారు. ఒకవేళ ద్వైపాక్షిక చర్చలు, వెనక్కి తగ్గుతామని ప్రకటించినా ఆ దేశాన్ని అంత సులువుగా నమ్మకూడదన్నారు. భారత్‌తో యుద్ధానికి కాలు దువ్వితే పాక్ ఆక్రమిత కశ్మీర్, బలోచిస్థాన్ వంటివి కోల్పోవాల్సి వస్తుందని వ్యాఖ్యానించారు. గత ఉదంతాలను పాక్ ఓసారి గుర్తు చేసుకోవాలన్నారు. ఈ మేరకు 'ఆపరేషన్ సిందూర్', తదనంతరం భారత్-పాక్ మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల గురించి ఈనాడు.నెట్‌తో ఎక్స్‌క్లూజివ్‌గా మాట్లాడారు. కార్గిల్ యుద్ధ సమయంలో నార్తర్న్ కమాండ్‌కు చీఫ్ స్టాఫ్‌గా వ్యవహరించిన ఆయన.. వివిధ అంశాలపై మాట్లాడారు. ఆయన మాటల్లోనే..పహల్గాంలో పర్యాటకానికి వచ్చిన వారిని మతం అడిగి మరీ పాకిస్థాన్ ఉగ్రవాదులు దాడికి పాల్పడ్డారు. దానికి ప్రతిగా భారత్ 'ఆపరేషన్ సిందూర్' చేపట్టింది. భారత్ కేవలం పాక్ ఉగ్రస్థావరాల మీదే దాడికి పాల్పడింది. మిలటరీ, పౌరుల జోలికి పోలేదు. భారత్ తనంతట తానుగా యుద్ధాన్ని కోరుకోవడం లేదనడానికి ఇదే నిదర్శనం. పాక్ పరిస్థితి వేరు. ఆర్థికంగా అంతంత మాత్రంగానే ఉన్నా.. భారత్‌ను చూసి ఓర్వలేక కావాలనే కయ్యానికి కాలు దువ్వుతోంది. అక్కడి ప్రజలను, దేశ ఆర్థిక పరిస్థితి గురించి పట్టించుకునే పరిస్థితిలో ఆ దేశం లేదు. అక్కడి మిలటరీ ఏం చెప్తే అది. ఉగ్రవాదాన్ని మాత్రం వారు వదలరు. లష్కరే తయ్యిబా, జైషే మహ్మద్ వంటి ఉగ్ర ముఠాలను స్ట్రాటజిక్ అసెట్‌లుగా ఆ దేశం భావిస్తోంది. ఉగ్రవాదుల్ని ముందు పెట్టి మిలటరీ వెనుకుండి నడిపిస్తోంది.మన సన్నద్ధతలో మనం ఉండాలి..భారత్ తమపై చేస్తున్న సైనిక దాడిని ఇక్కడితో ఆపితే తాము కూడా ఉద్రిక్తతలు తగ్గించడానికి చర్యలు తీసుకుంటామని ఓ వైపు అక్కడి విదేశాంగ శాఖ చెబుతోంది. మరోవైపు తమ సైన్యాన్ని సరిహద్దులవైపు నడిపిస్తోంది. మన దృష్టి మరల్చేందుకు పాక్ ఇలాంటి కుయుక్తులను పన్నుతుంటుంది. పాక్ ఎప్పుడు ఏ మూల నుంచైనా దాడి చేసే అవకాశం ఉంది. మన సన్నద్ధతలో మనం ఉండాలి. పాక్ ఓ వైపు డ్రోన్లను ప్రయోగిస్తోంది. స్కూళ్లు, ప్రార్థనా మందిరాలు, ఆస్పత్రుల మీద దాడులు చేస్తోంది. మనం పాక్ పౌరుల జోలికి పోకపోయినా.. దాయాది దేశం మాత్రం ఉన్మాదంతో ఈ తరహా దాడులకు పాల్పడుతోంది. తమ ఆర్మీ బలమైనదని నిరూపించుకునే ప్రయత్నం చేస్తోంది. వాస్తవానికి అక్కడి పౌరులకే ఆర్మీ అంటేనే ఏహ్య భావం. వాళ్ల పట్ల ప్రజలకు ఉన్నది భయమే తప్ప.. గౌరవం కాదు.


## జాతీయరక్షణ నిధికి ఒక నెల జీతం విరాళం

అమరావతి: దేశ రక్షణ కోసం పోరాడుతున్న వీరజవాన్లకు సంఘీభావంగా తన ఒక నెల వేతనం (రూ.2,17,000) జాతీయ రక్షణ నిధికి విరాళంగా ఇస్తున్నట్లు- ఎపి అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ... ఉగ్రవాద నిర్మూలనలో భారత సాయుధ దళాలు ప్రదర్శిస్తున్న ధైర్యసాహసాలు దేశ ప్రజలందరికీ గర్వకారణంగా నిలుస్తున్నాయని అన్నారు. భారతదేశం సాయుధ దళాలు చేస్తున్న ధైర్యసాహసాలు ప్రతి భారతీయునిలో గర్వాన్ని కలిగిస్తున్నాయని తెలిపారు. దేశ రక్షణ కోసం ప్రాణాలను పణంగా పెట్టి పోరాడుతున్న వీర జవాన్లకు సంఘీభావం తెలిపారు. తన నెల జీతాన్ని జాతీయ రక్షణ నిధికి విరాళంగా ఇచ్చినట్లు- స్పీకర్ అయ్యన్నపాత్రుడు వెల్లడించారు. ఈ మేరకు తన నెల జీతం రూ.2,17,000లను ఆన్ లైన్ ద్వారా జాతీయ రక్షణ నిధికి ట్రాన్స్‌ఫర్ చేసినట్లు-.. రిసిప్ట్‌ను కూడా ఆయన విడుదల చేశారు.

## తెలియదు.. గుర్తులేదు.. చెప్పలేను!..


అమరావతి: తెదేపా కేంద్ర కార్యాలయంపై దాడికి సంబంధించి తనకు ముందస్తు సమాచారం లేదని, టీవీల్లో చూసే తెలుసుకున్నానని రాష్ట్ర ప్రభుత్వ మాజీ సలహాదారు, వైకాపా ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి మరోసారి సీఐడీ విచారణలో పాతపాటే పాడారు. 'కార్యాలయంపై దాడికి వెళ్లాలని నేనెవ్వరినీ ప్రేరేపించలేదు. ఆ సమయంలో ఉప ఎన్నికల ప్రచారంలో ఉన్నా' అని చెప్పగా.. అందుకు సంబంధించిన ఆధారాలివ్వాలని పోలీసులు అడిగారు. తర్వాత ఇస్తానంటూ ఆయన దాటవేత ధోరణిలో సమాధానమిచ్చారు. తెదేపా ప్రధాన కార్యాలయంపై దాడికి సంబంధించి 120వ నిందితుడిగా ఉన్న సజ్జలను శుక్రవారం గుంటూరు సీఐడీ పోలీసులు విచారించారు. ఉదయం 11.30కి కార్యాలయం లోపలికి వెళ్లిన ఆయన మధ్యాహ్నం 12.45 గంటలకు బయటకొచ్చారు. ఆ వ్యవధిలో సీఐడీ పోలీసులు 27 ప్రశ్నలు సంధించారు. వాటికి ఆయన నాకు తెలియదు.. నా పరిధి కాదు.. గుర్తులేదు.. నా అభిప్రాయం చెప్పలేను.. అంటూ సూటిగా స్పందించలేదని తెలిసింది. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం.. సజ్జలకు వేసిన ప్రశ్నలు, ఆయనిచ్చిన సమాధానాలిలా ఉన్నాయి.

## రాష్ట్రంలో పలు జిల్లాల్లో తేలికపాటి వర్షాలు



హైదరాబాద్: రాష్ట్రంలోని పలు జిల్లాల్లో మూడు రోజుల పాటు- తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం ప్రకటించింది. ఈ మూడు రోజుల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు కూడా సాధారణం కంటే రెండు లేదా మూడు డిగ్రీలు తక్కువ ఉండే అవకాశం ఉందని వెల్లడించింది. పలు జిల్లాల్లో ఈరోజు ఉరుములు, మెరుపులతో పాటు- గంటకు 30 కి.మీ. నుంచి 40 కి.మీ.ల వేగంతో ఈదురుగాలులతో కూడిన వర్షాలు(శ) పడతాయని సూచించింది. రానున్న రెండు రోజులు కూడా గంటకు 40 కి.మీ. నుంచి 50 కి.మీ.ల వేగంతో ఈదురుగాలులతో కూడిన వర్షాలు పడతాయని హెచ్చరించింది.

# రైల్వేలో జనరల్ బోగీకి త్రీస్టార్ హోటల్ రేంజ్ ఏసీ సౌకర్యాలు..




గుంటూరు: రైల్వే ట్రాక్‌ల నిర్వహణ సిబ్బంది కోసం దక్షిణ మధ్య రైల్వే సరికొత్త ఆలోచన చేసింది. గుంటూరులో త్రీస్టార్ హోటల్ తరహా వసతులతో జనరల్ బోగీలను రూపొందిస్తోంది. ఇందులో సిబ్బందికి విశ్రాంతి తీసుకోవడానికి సోఫాలు, ఏసీ గదులు, వంటగది, స్నానపు గదులు వంటి సౌకర్యాలు ఉన్నాయి. అత్యవసర సమయాల్లో సిబ్బందిని ఈ బోగీల ద్వారా ట్రాక్‌ల వద్దకు తరలించి మరమ్మతులు చేయిస్తారు. ఇప్పటికే 22 ఆధునిక కోచ్‌లను తయారు చేశామని అధికారులు తెలిపారు.

మన దేశంలో నిత్యం వేలాదిమంది జనాలు నిత్యం రైళ్లో ప్రయాణిస్తుంటారు.. కోట్లాదిమందిని మన రైళ్లు వారి గమ్య స్థానాలకు చేరుస్తాయి. మరి ఆ రైళ్లు నడవాలంటే ట్రాక్ చాలా కీలకం.. ట్రాక్ మ్యాన్‌లు, టెక్నీషియన్‌లు, సెక్షన్ ఇంజినీర్లు పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుంటారు. ఏదైనా ప్రమాదం జరిగినా, ట్రాక్‌ల విషయంలో సమస్యల వచ్చినా.. ఇతర అత్యవసర సమయాల్లో వీరి పాత్ర చాలా కీలకం. అయితే ఇలా మన కోసం కష్టపడే రైల్వే ఉద్యోగులు, ఇతర సిబ్బంది కోసం అధికారులు సరికొత్త ఆలోచన చేశారు. ఇకపై వీరు విధుల్లో ఉన్నప్పుడు విశ్రాంతి తీసుకోవడానికి జనరల్ బోగీలను తయారు చేస్తున్నారు.

గుంటూరులో రైల్వేశాఖ ఈ జనరల్ బోగీలను త్రీస్టార్ హోటల్ వసతులతో అత్యాధునికంగా తయారు చేస్తోంది. ట్రాక్ పరిరక్షణ సిబ్బంది కోసం వీటిని ప్రత్యేకంగా రూపొందిస్తున్నారు. దేశంలోనే మొదటిసారిగా ఇలాంటి బోగీలను గుంటూరులో తయారు చేస్తున్నారు. దక్షిణ మధ్య రైల్వేలోని అన్ని డివిజన్లకు ఈ క్యాంపింగ్ కోచ్‌లను సరఫరా చేస్తారు. దీని కోసం నల్లపాడులో శాటిలైట్ ట్రాక్ మిషన్ షెడ్‌ను ఏర్పాటు చేశారు. ఈ బోగీలను సీనియర్ సెక్షన్

ఇంజినీర్, సీనియర్ టెక్నీషియన్, టెక్నీషియన్, కలాసీలకు కేటాయిస్తారు. గతంలో వీరికి సాధారణ బోగీలు ఇచ్చేవారు. ఇప్పుడు వారి కోసం సోఫాలు, డైనింగ్ హాలుతో కూడిన పడక గదులు, వంట గది, స్నానపు గదులు వంటి అన్ని సౌకర్యాలతో బోగీలను తయారు చేస్తున్నారు. చాలా తక్కువ ఖర్చుతోనే ఈ బోగీలను సిద్ధం చేస్తున్నారు.

ఒకవేళ రైల్వే ట్రాక్‌లో ఎక్కడైనా సమస్య వస్తే.. వెంటనే ఈ జనరల్ కోచ్‌లలో సిబ్బందిని అక్కడికి తరలిస్తారు. ప్రత్యేక ఇంజిన్‌తో వారిని తీసుకెళ్లి మరమ్మతులు చేయిస్తారు. ఈ క్యాంపింగ్ కోచ్‌లను దక్షిణ మధ్య రైల్వేలోని అన్ని డివిజన్లకు పంపుతున్నామని సీనియర్ సెక్షన్ ఇంజినీర్ కృష్ణ అంటున్నారు. ఇప్పటికి 22 ఆధునిక కోచ్‌లను తయారు చేశామన్నారు. ప్రతి రోజూ ట్రాక్ మరమ్మతుల పనుల్లో బిజీగా ఉండే రైల్వే ఉద్యోగులు, సిబ్బంది కోసం అధికారులు సరికొత్త ఐడియా అదిరిపోయింది. ప్రజల కోసం కష్టపడుతున్న వాళ్లకు ఆమాత్రం సౌకర్యాలు ఉండాలి కదా అంటున్నారు.

# జాతీయ, అంతర్జాతీయ క్రీడల్లో రాణించడం అభినందనీయం.

**అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్య నారాయణ.**

**క్రీడాకారిణిని సన్మానించిన జిల్లా ఒలంపిక్ సంఘం.**

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, మే 10:**

జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో వివిధ క్రీడల్లో రాణిస్తున్న నిజామాబాద్ జిల్లాకు చెందిన క్రీడా మణులు మన జిల్లా కీర్తి ప్రతిష్టలను ప్రపంచవ్యాప్తంగా తెలియ చెప్పడం అభినందనీయమని అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ కొనియాడారు. క్రీడలకు సంబంధించిన వసతులను సమకూర్చుకునేందుకు అందరం ఐకమత్యంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని స్థానిక రైల్వే స్టేషన్ ప్రాంతంలో గల గీత భవనంలో జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు భక్త వత్సలం, ప్రధాన కార్యదర్శులు డాక్టర్ బొబ్బిలి నరసయ్య అధ్యక్షతన జాతీయస్థాయి ఫుట్బాల్ టోర్నమెంట్ జట్టులో స్థానం పదిలం చేసుకున్న గుగోలోత్ సౌమ్య కు సన్మాన కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్య నారాయణ హాజరై, ఆమెను అభినందిస్తూ శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నిజామాబాద్ జిల్లా కు చెందిన క్రీడా ఆణిముత్యాలు నికత్ జరీన, ఎండల సౌందర్య, అంతర్జాతీయ స్థాయి క్రీడల్లో రాణించి తన సత్తా చాటడమే కాకుండా జిల్లానుప్రపంచ స్థాయి లో నిలిపారని కొనియాడారు. అలాగే గుగోలోత్ సౌమ్య ఇటీవల ఫుట్బాల్ క్రీడలో అంతర్జాతీయస్థాయిలో తన స్థానాన్ని పదిలం చేసుకోవడం అభినందనీయమన్నారు. జిల్లాలో అనేకమంది క్రీడాకారులు సరైన వసతులు లేక ఇబ్బందులకు గురవుతున్న తమ




తల్లిదండ్రుల ప్రోత్సాహంతో జాతి అంతర్జాతీయ స్థాయి క్రీడల్లో రాణిస్తూ తమ సత్తాను చాటడం పై హర్షం వ్యక్తం చేశారు. అలాగే ఎంతో మంది క్రీడాకారులకు ప్రోత్సాహాన్ని అందించేందుకు తాను జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులతో కలిసి ఐక్యతతో క్రీడలకు సంబంధించిన వసతులను సమకూర్చుకునేందుకు తాను అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు. అనంతరం ఒలంపిక్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ బొబ్బిలి నర్సయ్య, ఉపాధ్యక్షులు భక్త వత్సలం మాట్లాడుతూ, నిజామాబాద్ జిల్లా కు చెందిన క్రీడాకారులు జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో తమ సత్తాను చాటుతున్నప్పటికీ, క్రీడాకారు లకు తగిన ప్రోత్సాహకర వసతులు లేక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు.

ఎన్ని ప్రభుత్వాలు వచ్చిన జిల్లాకు ప్రత్యేక క్రీడామైదానంతో పాటు, కోచ్ లు, తగు వసతులు లేక క్రీడాకారు ఇక్కట్లకు గురవుతున్నారని చెప్పారు. జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ తో పాటు అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తమ వెన్నంటే ఉండి క్రీడ మైదానాన్ని ఏర్పాటు చేసుకోవడమే కాకుండా తమ ట్రస్ట్ ద్వారా క్రీడలకు సంబంధించి వసతుల ఏర్పాటు కు తగిన సహాయ సహకారాలను నందిస్తాననడం పట్ల తమ అసోసియేషన్, క్రీడాకారులు, హర్షం వ్యక్తం చేస్తూ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోచ్ నాగరాజు, గుగోలోత్ సౌమ్య కోశాధికారి. భూమ్ రెడ్డి, గాధరి సంజీవరెడ్డి. అబ్బన్న. రమేష్. ఉమర్. సురేష్. జావీద్. వెంకటేష్. తల్లిదండ్రులు, క్రీడాకారులు. క్రీడా సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మనోరమ"లో స్టాఫ్ నర్సు మృతి.

**- అనుమానం వ్యక్తం చేస్తూ పోలీసులకు కుటుంబ సభ్యుల పిర్యాదు.**

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, మే 10:**

జిల్లా కేంద్రంలోని మనోరమ ఆసుపత్రిలో స్టాఫ్ నర్సు అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. ఈ సంఘటన శనివారం ఉదయం బాధిత కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వెలుగు చూసింది. కామారెడ్డి జిల్లా డొంగిల్ కు చెందిన శిల్ప (27) మనోరమ ఆసుపత్రిలో స్టాఫ్ నర్సుగా పని చేస్తున్నారు. శుక్రవారం రాత్రి ఎమర్జెన్సీ వార్డులో విధులు నిర్వహించగా శిల్ప విశ్రాంతి తీసుకుంటానని చెప్పి ఆసుపత్రిలోనే నిద్రించింది. ఉదయం తోటి సిబ్బంది శిల్పను నిద్ర లేపేందుకు ప్రయత్నించగా చలనం లేకపోవడంతో డాక్టర్లకు సమాచారం అందించారు. ఆసుపత్రి వైద్యులు ఆమె చనిపోయినట్లు ప్రకటించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. వారు వచ్చి తమ కూతురు మరణంపై అనుమానం ఉందని స్థానిక 1వ టౌన్ పోలీస్ స్టేషన్




లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని ఆసుపత్రిలో శుక్రవారం విధులు నిర్వహించిన సిబ్బందిని స్టేషన్ లో విచారించారు. శిల్ప మృతిపై అనుమానాలను నిర్ధారించేందుకు పోస్టుమార్టం నిర్వహించారు.

# పద్మశాలీలు ఐక్యంగా అభివృద్ధి చెందాలి.

**జిల్లా పద్మశాలి సంఘం గౌరవాధ్యక్షులు దీకొండ యాదగిరి.**

**ఘనంగా 49వ తర్పా నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం.**

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, మే 10**

పద్మశాలీలు ఐక్యంగా అభివృద్ధి చెందాలనీ జిల్లా పద్మశాలి సంఘం గౌరవాధ్యక్షులు దీకొండ యాదగిరి అన్నారు. నగరంలోని వినాయక్ నగర్ పద్మజ్యోతి పద్మశాలి సంఘం 49వ తర్పా నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం శుక్రవారం రాత్రి సంఘ భవనంలో అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా పద్మశాలి సంఘం గౌరవాధ్యక్షులు దీకొండ యాదగిరి ముఖ్యాతిధిగా హాజరై ప్రసంగించారు.. పద్మశాలీలు ఐక్యంగా ముందుకు సాగి అభివృద్ధి చెందాలన్నారు. పద్మశాలీలు సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా అభివృద్ధి చెందేందుకు సంఘాల బాధ్యులు



కృషి చేయాలన్నారు.అనంతరం పద్మజ్యోతి పద్మశాలి సంఘం అధ్యక్ష కార్యదర్శులు అంకం రాజేందర్, గజం సుదర్శన్, కోశాధికారి సుప్పాల వెంకట లక్ష్మణ్ లతో పాటు ఇతర కార్యవర్గం చేత నిజామాబాదు నగర పద్మశాలి సంఘం అధ్యక్షుడు గుజ్జేటి వెంకటనర్సయ్య ప్రమాణ స్వీకారం చేయించారు. జిల్లా పద్మశాలి సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ పుల్గం హన్మాండ్లు, కోశాధికారి గుడ్ల భూమేశ్వర్, పద్మజ్యోతి పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు బత్తుల భుమయ్య కోట్టురి హన్మండ్లు, కార్యనిర్వాహక కార్యదర్శి పాము రాకేష్ , సహాయ కార్యదర్శులు బోమ్మెర సాయన్న పెంట నారాయణ, కార్యవర్గ సభ్యులు కట్ట వరప్రసాద్
గడ్డం సురేష్, ముఖ్య సలహాదారులు బత్తుల మురళి, రెగోండ మెహన్ కూమార్, పెంట అంబదాస్, నగర కమిటీ సభ్యులు అడిచర్ల మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

# యుద్ధప్రాతిపదికన సీతారామ-సీతమ్మ సాగర్ పనులు



**ఉమ్మడి ఖమ్మం జిల్లాలో నిర్మిస్తున్న సీతారామ-సీతమ్మ సాగర్ బహుళార్థ సాధక ప్రాజెక్టు పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసేందుకు ప్రభుత్వం సంకల్పించింది.**

**బహుళార్థ సాధక ప్రాజెక్టు పూర్తికి ప్రత్యేక ప్రణాళిక**

**ఉప ముఖ్యమంత్రి భట్టి, మంత్రులు ఉత్తమ్, తుమ్మల, పొంగులేటి సమీక్ష**

హైదరాబాద్: ఉమ్మడి ఖమ్మం జిల్లాలో నిర్మిస్తున్న సీతారామ–సీతమ్మ సాగర్ బహుళార్థ సాధక ప్రాజెక్టు పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసేందుకు ప్రభుత్వం సంకల్పించింది. ఈ ప్రాజెక్టు పూర్తికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించుకుని ముందుకు వెళ్లాలని నిర్ణయించింది. శనివారం హైదరాబాద్‌లోని జలసౌధలో ఈ ప్రాజెక్టుపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమీక్ష నిర్వహించారు. సమావేశం అనంతరం మంత్రి ఉత్తమ్ విలేకరులతో మాట్లాడారు. 7.80 లక్షల ఎకరాలకు నీళ్లివ్వడమే లక్ష్యం: మంత్రి ఉత్తమ్ భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల్లో 7.80 లక్షల ఎకరాలకు సాగునీరు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి ఉత్తమ్ పేర్కొన్నారు. 'సీతారామ పథకంలో ఇప్పటికే మూడు పంపుహౌస్‌లను ప్రారంభించగా మరొక దాని పనులు 97 శాతం పూర్తయ్యాయి. పాలేరు, ఏన్కూరు లింకు కాలువలు, సత్తుపల్లి ట్రంక్ కాలువ పనులు పురోగతిలో ఉన్నాయి. పనుల్లో ఇంజినీర్లు వేగం పెంచాలి. సీతమ్మసాగర్ బ్యారేజీ నిర్మాణానికి సంబంధించి పర్యావరణ అనుమతి లేకుండా నిర్మించినందుకు జాతీయ హరిత ట్రైబ్యునల్(ఎన్జీటీ) విధించిన రూ.51.41 కోట్ల అపరాధ రుసుం రద్దుకు చర్యలు తీసుకుంటున్నాం. ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య ప్రతిపాదించిన పనులను పరిశీలనలోకి తీసుకుంటాం' అని మంత్రి ఉత్తమ్ పేర్కొన్నారు. ప్రధాన కాలువ, సొరంగాల నిర్మాణాలపై చర్చసీతారామ ఎత్తిపోతల ప్రధాన కాలువ, డిస్ట్రిబ్యూటరీలు, సొరంగాల నిర్మాణాలపై సమావేశంలో కీలక చర్చ జరిగినట్లు తెలిసింది. అందిన సమాచారం మేరకు... ఈ ప్రాజెక్టుపై కొత్తగూడెం సర్కిల్ ఇంజినీర్ శ్రీనివాసరెడ్డి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇవ్వగా.. ఈఎన్సీ అనిల్‌కుమార్ పలు అంశాలు వివరించినట్లు సమాచారం. రూ.19,325 కోట్లతో చేపట్టాల్సిన బ్రాంచి కాలువలు, డిస్ట్రిబ్యూటరీల నిర్మాణాలకు సంబంధించి సవరించిన అంచనాలకు ప్రభుత్వ ఆమోదం అనంతరం ఉత్తర్వులు విడుదల కావాల్సి ఉంది. పునరాకృతితో చేపట్టిన సీతారామ పథకంలో ఇల్లెందు ప్రాంతానికి నీళ్లు వచ్చే మార్గం లేకుండా పోయిందని, ప్రత్యామ్నాయం చూపాల్సి ఉందని ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య ప్రశ్నించారు. ఈ ప్రాజెక్టులో సాంకేతికంగా ఇది ఎంత వరకు సాధ్యం అంటూ.. మంత్రి పొంగులేటి ప్రశ్నించారు. ఈ భూ సేకరణ ఎందుకు పూర్తి కావడం లేదన్నారు. చాలాకాలం నుంచి ఒకే చోట పనిచేస్తున్న అధికారులను మార్చితేగానీ ఫలితాలు వచ్చేలా లేవు అని పేర్కొన్నారు. సమీక్షలో శాఖ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్, ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

# కులగణన నిర్ణయం చరిత్రాత్మకం

సోమాజిగూడ: ప్రధానిగా నరేంద్రమోదీ ఉండటంతోనే దేశంలో బీసీల కులగణన నిర్ణయం సాధ్యమైందని ఉత్తర్‌ప్రదేశ్ బీసీ సంక్షేమశాఖ సహాయ మంత్రి నరేంద్రకశ్యప్ అభిప్రాయపడ్డారు. బ్యాక్వర్డ్ క్లాస్ సెంటర్ ఫర్ ఎంపవర్‌మెంట్ (బీసీసీఈ) ఆధ్వర్యంలో 'కుల గణన: ఓబీసీల భవిష్యత్తు నిర్మాణంబీ సామాజిక న్యాయం' అంశంపై శనివారం సోమాజిగూడలోని ఓ హోటల్‌లో రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. బీసీసీఈ డైరెక్టర్ తూళ్ల వీరేందర్‌గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో నరేంద్ర కశ్యప్ మాట్లాడారు. విద్య, రాజకీయ, ఇతర రంగాల్లోనూ ఓబీసీలు క్రియాశీలకంగా ఎదగాల్సిన అవసరం ఉందన్నారు. ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్ మాట్లాడుతూ.. "మోదీ ప్రధాని అయ్యాక ఓబీసీలకు ప్రాధాన్యం పెరిగింది. పేద ముస్లింలకు భాజపా వ్యతిరేకం కాదు. వారిని బీసీల్లో చేర్చి అందులోని 10శాతం రిజర్వేషన్ కట్టబెట్టడం అన్యాయం' అని పేర్కొన్నారు. అన్ని బీసీ సంఘాలు, మేధావులు ప్రజల్లో విస్తృతంగా చర్చలు జరిపి కులగణనపై సూచనలిస్తే.. కేంద్రం దృష్టికి తీసుకెళతామని చెప్పారు. రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ.. కులగణనకు కేంద్రం ముందుకు రావడం ప్రజల్లో ఉన్న ఆకాంక్ష మేరకే తప్ప ప్రతిపక్షాల డిమాండ్‌తో కాదన్నారు. తెలంగాణలో జరిగిన సర్వేలో
సంబంధంలేని ప్రశ్నావళితో చాలామంది తమ కులం పేరు చెప్పలేదని, ఇప్పుడు అందరూ నిరభ్యంతరంగా చెప్పాలని కోరారు. తెలంగాణ బీసీ కమిషన్ మాజీ ఛైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు, విశ్రాంత ఐఏఎస్ అధికారులు డా.చిరంజీవులు, నరహరి, బీసీ సంఘాల నేతలు వీజీఆర్ నారగోని, సీఎల్ఎన్ గాంధీ, తాడూరి శ్రీనివాస్, వెంకటేశ్వరరావు, ఓరుగంటి వెంకటేశంగౌడ్, దాసు సురేష్, గుజ్జ సత్యం, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మరో కొత్త హైవే.. ఈ రూట్‌లోనే రెండు లైన్లుగా...

సిగరమాన్ మెట్ట నుంచి వాహనాలు ఒకవైపు ప్యాపిలికి, మరోవైపు డోన్‌కు వెళ్తాయి. అయితే ఈ రోడ్డును ప్యాపిలి నుంచి బనగానపల్లి వరకు నిర్మించి, టంగుటూరు మీదుగా మహనంది మండలం గాజులపల్లె వద్ద అమరావతి రోడ్డులో కలిపే ఆలోచనలో ప్రభుత్వం ఉంది. ఈ రోడ్డుకు సంబంధించి ఉన్నత అధికారులు ప్రాజెక్టు నివేదిక తయారు చేస్తున్నారని ఆర్అండ్‌బీ ఏఈ హుసేని తెలిపారు. ఈ రోడ్డు అందుబాటులోకి వస్తే దాదాపు 20 గ్రామాల ప్రజల ఇబ్బందులు తీరతాయని.. అలాగే అమరావతి రోడ్డుకు కూడా కనెక్టివిటీ పెరుగుతుందంటున్నారు. త్వరలోనే సర్వే పూర్తి చేసి మ్యాప్, డీపీఆర్ తయారు చేసి పనులు ప్రారంభించాలని భావిస్తున్నారు.

**ఆంధ్రప్రదేశ్:** రాయలసీమలో రోడ్ల అభివృద్ధికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోంది. బనగానపల్లి–ప్యాపిలి మధ్య 52 కిలోమీటర్ల మేర రోడ్డును రెండు వరుసలుగా విస్తరించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో ఈ పనులు చేపట్టనున్నారు. డ్రోన్



సర్వే ద్వారా మ్యాప్ తయారీ జరుగుతోంది. ఈ రోడ్డు నిర్మాణం పూర్తయితే 20 గ్రామాల ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగుపడుతుంది. అంతేకాకుండా అమరావతికి కనెక్టివిటీ కూడా పెరుగుతుందని అధికారులు తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాయలసీమలో రోడ్లపై ఫోకస్ పెట్టింది. నేషనల్ హైవేలతో పాటుగా, స్టేట్ హైవేలను విస్తరిస్తున్నారు.. కేంద్రం సాయంతో కొన్ని ప్రాజెక్టుల్ని, పీపీపీ (ప్రైవేట్ ప్రభుత్వ భాగస్వామ్యం లో) విధానంలో కొన్ని రోడ్లను డెవలప్ చేస్తున్నారు. ఈ క్రమంలో బనగానపల్లి–ప్యాపిలి మధ్య రోడ్డును రెండు వరుసలుగా మార్చనున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో ఈ రోడ్డు పనులు చేపట్టనున్నారు. మొత్తం 52 కి.మీ మేర రోడ్డును విస్తరిస్తారు.. ఈ మేరకు డ్రోన్ సర్వే చేసి మ్యాప్ తయారు చేస్తున్నారు. ప్రస్తుతం రోడ్డు ఒకే వరుసలో ఉండటంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు.

బనగానపల్లి నుంచి ప్యాపిలికి ఆర్టీసీ బస్సులో వెళ్లడానికి రెండు గంటలు పడుతోంది. ఈ రోడ్డు సరిగా లేకపోవడం, ఆర్డినరీ బస్సులు మాత్రమే ఉండటంతో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. బనగానపల్లి నుంచి గార్లదిన్నె వరకు సిమెంట్ లారీలు ఎక్కువగా తిరుగుతున్నాయి.. ఈ క్రమంలో రోడ్డు ఇరుకుగా ఉండటంతో దద్దణాల చెరువు దగ్గర ప్రమాదాలు జరుగుతున్నాయి. బనగానపల్లి–ప్యాపిలి మార్గంలో దాదాపు 20 గ్రామాలు ఉన్నాయి. వాటిలో పాతపాడు, చిన్నరాజుపాలెం, యాగంటిపల్లె, పసుపుల, జలదుర్గం ముఖ్యమైనవి.

సిగరమాన్ మెట్ట నుంచి వాహనాలు ఒకవైపు ప్యాపిలికి, మరోవైపు డోన్‌కు వెళ్తాయి. అయితే ఈ రోడ్డును ప్యాపిలి నుంచి బనగానపల్లి వరకు నిర్మించి, టంగుటూరు మీదుగా మహనంది మండలం గాజులపల్లె వద్ద అమరావతి రోడ్డులో కలిపే ఆలోచనలో ప్రభుత్వం ఉంది. ఈ రోడ్డుకు సంబంధించి ఉన్నత అధికారులు ప్రాజెక్టు నివేదిక తయారు చేస్తున్నారని ఆర్అండ్‌బీ ఏఈ హుసేని తెలిపారు. ఈ రోడ్డు అందుబాటులోకి వస్తే దాదాపు 20 గ్రామాల ప్రజల ఇబ్బందులు తీరతాయని.. అలాగే అమరావతి రోడ్డుకు కూడా కనెక్టివిటీ పెరుగుతుందంటున్నారు. త్వరలోనే సర్వే పూర్తి చేసి మ్యాప్, డీపీఆర్ తయారు చేసి పనులు ప్రారంభించాలని భావిస్తున్నారు. ఇటు రాయలసీమ జిల్లాల నుంచి అమరావతికి కనెక్టివిటీని పెంచే పనిలో ఉంది కూటమి ప్రభుత్వం. అందుకే రాయలసీమలోని ప్రాజెక్టులపై ఫోకస్ పెట్టారు. వీలైనంత త్వరగా ఆ పనుల్ని పూర్తి చేసే పనిలో ఉన్నారు.

# ఢిల్లీ తెలంగాణ భవన్‌లో కంట్రోల్ రూమ్..

తెలంగాణ: భారత్-పాక్ సరిహద్దుల్లో ఉద్రిక్తతలు పెరుగుతుండటంతో కేంద్రం అప్రమత్తమై అన్ని రాష్ట్రాలను అలర్ట్ చేసింది. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. సరిహద్దు ప్రాంతాల్లో ఉన్న తెలంగాణ ప్రజల కోసం న్యూఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో 24 గంటలూ పనిచేసే కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసింది. అక్కడి పరిస్థితులపై ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తూ.. అవసరమైన సహాయం చేసేందుకు సిద్ధమైంది.

భారత్-పాక్ సరిహద్దుల్లో పెరుగుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. అన్ని రాష్ట్రాలకు హైఅలర్ట్ ప్రకటించింది. దీంతో తెలంగాణ ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టింది. సరిహద్దు రాష్ట్రాల్లో నివసిస్తున్న తెలంగాణ ప్రజల కోసం న్యూఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసింది. సరిహద్దుల్లోని ప్రస్తుత పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని.. తెలంగాణ నివాసితులకు ఎప్పటికప్పుడు సహాయం, సమాచారం, అవసరమైన సేవలు అందించడమే ఈ కంట్రోల్ రూమ్ ముఖ్య ఉద్దేశం. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. ఈ కంట్రోల్ రూమ్ 24 గంటలూ నిరంతరాయంగా పనిచేస్తుంది.

ఢిల్లీలోని తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్ కార్యాలయం ఈ కంట్రోల్ రూమ్ సంప్రదింపు



నెంబర్లను విడుదల చేసింది. సహాయం కోసం ల్యాండ్‌లైన్ నెంబర్: 011-23380556, రెసిడెంట్ కమిషనర్ ప్రైవేట్ సెక్రటరీ లైజన్ హెడ్ వందన మొబైల్ నెంబర్: 9871999044, రెసిడెంట్ కమిషనర్ వ్యక్తిగత సహాయకుడు హైదర్ అలీ నఖ్వీ మొబైల్ నెంబర్: 9971387500, లైజన్ ఆఫీసర్ జి. రక్షిత్ నాయక్ మొబైల్ నెంబర్: 9643723157, పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ సీహెచ్. చక్రవర్తి మొబైల్ నెంబర్: 9949351270 లను సంప్రదించవచ్చునని సూచించారు.

ఇదే తరహాలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా భారత్-పాక్ ఉద్రిక్తతల నేపథ్యంలో ఢిల్లీలోని ఏపీ భవన్‌లో కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసింది. ఏపీ భవన్‌లోని కంట్రోల్ రూమ్ సంప్రదింపు నెంబర్లు: 011-23387089, 98719 99430, 98719 99053 ఇచ్చింది. అదనపు సమాచారం ,సహాయం కోసం డిప్యూటీ కమిషనర్ మొబైల్ నెంబర్: 98719 90081, లైజన్ ఆఫీసర్ మొబైల్ నెంబర్: 9818395787 కూడా అందుబాటులో ఉంచారు. ఇరు రాష్ట్ర ప్రభుత్వాలు తమ ప్రజల భద్రత, అవసరాలకు ప్రాధాన్యతనిస్తూ ఈ చర్యలు తీసుకున్నాయి. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల ముఖ్య కార్యదర్శులు, పరిపాలనాధికారులకు లేఖ ద్వారా కీలక ఆదేశాలు జారీ చేసింది. ఆయా ప్రాంతాల్లో అవసరమైన ముందస్తు జాగ్రత్తలు సమర్థవంతంగా చేపట్టేందుకు వీలుగా సివిల్ డిఫెన్స్ చట్టంలోని అత్యవసర అధికారాలను వినియోగించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాలను కోరింది. ఇక ఆపరేషన్ సిందూర్‌పై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు. ఈ నేపథ్యంలో బీఎస్ఎఫ్, సీఐఎస్ఎఫ్ డీజీలతో కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఇవాళ మధ్యాహ్నం 12.30 గంటలకు సమీక్ష నిర్వహించారు. సరిహద్దుల్లో భద్రత, పరిస్థితులపై సుదీర్ఘంగా చర్చించారు.

సహాయం కోసం ల్యాండ్‌లైన్ నెంబర్: 011-23380556, రెసిడెంట్ కమిషనర్ ప్రైవేట్ సెక్రటరీ లైజన్ హెడ్ వందన మొబైల్ నెంబర్: 9871999044, రెసిడెంట్ కమిషనర్ వ్యక్తిగత సహాయకుడు హైదర్ అలీ నఖ్వీ మొబైల్ నెంబర్: 9971387500, లైజన్ ఆఫీసర్ జి. రక్షిత్ నాయక్ మొబైల్ నెంబర్: 9643723157, పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ సీహెచ్. చక్రవర్తి మొబైల్ నెంబర్: 9949351270 లను సంప్రదించవచ్చునని సూచించారు. ఇదే తరహాలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా భారత్-పాక్ ఉద్రిక్తతల నేపథ్యంలో ఢిల్లీలోని ఏపీ భవన్‌లో కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసింది. ఏపీ భవన్‌లోని కంట్రోల్ రూమ్ సంప్రదింపు నెంబర్లు: 011-23387089, 98719 99430, 98719 99053 ఇచ్చింది. అదనపు సమాచారం ,సహాయం కోసం డిప్యూటీ కమిషనర్ మొబైల్ నెంబర్: 98719 90081, లైజన్ ఆఫీసర్ మొబైల్ నెంబర్: 9818395787 కూడా అందుబాటులో ఉంచారు.

## బస్టాండ్లలో ఇదేం పని రా బాబు..

ఆదిలాబాద్: ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని అసిఫాబాద్ కేంద్రంలోని బస్టాండ్ దొంగతనాలకు ప్రధాన అడ్డాగా మారింది. రద్దీ సమయంలో ప్రయాణికులు బస్సుల్లో ఎక్కేటప్పుడు లేదా దిగేటప్పుడు తమ సామగ్రిపై దృష్టి లేకుండా ఉండటం వల్ల, దొంగలు తమ పని చాలా సులువుగా ముగిస్తున్నారు. ముఖ్యంగా నగదు, బంగారు ఆభరణాలు, మొబైల్ ఫోన్లు, పర్సులు చిటికెలో మాయం అవుతున్నాయి. బాధితులు తేరుకునేలోపే దొంగలు అక్కడి నుంచి కనుమరుగవుతున్నారు. దీనికి సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.

తెలంగాణలోని బస్టాండ్లలో దొంగతనాలు సాధారణ విషయంగా మారుతున్నాయి. రద్దీగా ఉండే సమయాల్లో ప్రయాణికులు బస్సుల్లో ఎక్కుతున్నప్పుడు, దిగుతున్నప్పుడు దొంగలు తమ పనిని సులువుగా కానిస్తున్నారు. ప్రయాణికుల బ్యాగులు, నగలు, పర్సులు , మొబైల్ ఫోన్లు




క్షణాల్లో మాయమవుతు న్నాయి. బాధితులు తేరుకునేలోపే జరగాల్సిన నష్టం జరిగిపోతోంది. ఆర్టీసీ సంస్థ ఇలాంటి ముఖ్యమైన ప్రదేశాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. కొత్తగా వచ్చే ప్రయాణికులపై నిఘా ఉంచాల్సిన బస్టాండ్ ప్రాంతంలో సీసీ కెమెరాలు సరిగా లేకపోవడం ఆర్టీసీ వైఫల్యానికి కారణమవుతోంది. దీనివల్ల ప్రయాణికుల భద్రత ప్రశ్నార్థకంగా మారుతోంది.

జిల్లా కేంద్రంలోని బస్టాండ్‌లో ఐదు ప్లాట్‌ఫారమ్‌లు ఉన్నాయి. గతంతో పోలిస్తే బస్సులు, ప్రయాణికుల సంఖ్య పెరగడంతో మరో ఐదు ప్లాట్‌ఫారమ్‌లను విస్తరించాల్సిన అవసరం ఉంది. ఈ బస్టాండ్ నుండి ప్రతిరోజు సుమారు 5-6 వేల మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుంటారు. ఇంతటి కీలకమైన బస్టాండ్‌లో పోలీసు శాఖ కేవలం ఒకే చోట రెండు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసింది. అవి కూడా పరిమిత ప్రాంతాన్ని మాత్రమే కవర్ చేస్తున్నాయి. గత నెలలో మహారాష్ట్ర నుండి ఆసిఫాబాద్‌కు ఒక బస్సులో వచ్చిన ప్రయాణికురాలి బ్యాగు నుండి నగలు దొంగతనానికి గురయ్యాయి. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. ఇలాంటి దొంగతనాలు ఇక్కడ తరచుగా జరుగుతున్నాయి. మంచిర్యాల, హైదరాబాద్ మరియు మహారాష్ట్రలోని వివిధ ప్రాంతాలకు కాగజ్‌నగర్ బస్టాండ్ నుండి ప్రతిరోజు వందలాది మంది ప్రయాణికులు ప్రయాణిస్తుంటారు. ఈ బస్టాండ్ మొత్తానికి కంట్రోలర్ గది వద్ద ఒకే ఒక్క సీసీ కెమెరా ఏర్పాటు చేశారు. అది కూడా పనిచేయడం లేదు. దీనివల్ల దొంగతనాలు జరిగినప్పుడు నిందితులను పట్టుకోవడం పోలీసులకు కష్టతరంగా మారుతోంది. ఇటీవల మంచిర్యాలకు చెందిన ఒక మహిళ బస్సు ఎక్కిన కొద్దిసేపటికే తన బ్యాగు దొంగతనానికి గురైంది. బ్యాగులో ఉన్న బంగారు ఆభరణాలు పోవడంతో ఆమె పోలీసులకు ఫిర్యాదు చేసింది.

మహారాష్ట్ర నుండి ఈ ప్రాంతానికి మంచి సంబంధాలు ఉండటంతో అనేక మంది ప్రయాణికులు ఇక్కడికి వస్తుంటారు. దొంగతనాలకు పాల్పడే కొందరు మహారాష్ట్రకు పారిపోతుండటంతో వారిని పట్టుకోవడం పోలీసులకు కష్టతరంగా మారుతోంది. పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తున్నప్పటికీ, బస్టాండ్ లోపల జరిగే కార్యకలాపాలపై పెద్దగా దృష్టి సారించడం లేదని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. ఉదయం నుంచి రాత్రి వరకు కూడా దొంగలు ఏదో ఒక సమయం లో ఇలాంటి పనులకు పాల్పడుతున్నారు. రాత్రి అయిందంటే చాలు ఇంకా రెచ్చిపోతున్నారు. ప్రయాణికులు రాత్రి వేళలో అప్రమత్తంగా ఉండాల్సిన అధికారులు సూచిస్తున్నారు.

## లంచం డబ్బును టీషర్ట్‌లో చుట్టి బయట పడేసిన అధికారి

సిరిసిల్ల: రాజన్న సిరిసిల్ల జిల్లా నీటిపారుదల ఈఈ అమరేందర్‌రెడ్డి రూ.75 వేల లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కాడు. అధికారులు వస్తున్నారని తెలుసుకుని డబ్బును కుమారుడి టీషర్ట్‌లో చుట్టి ఇంటి బయటకు విసిరేశాడు. ఆ తర్వాత అమాయకుడిలా నటించాడు. అయితే సీసీటీవీ ఫుటేజీతో అతని బండారం బయట పడింది. ఏసీబీ అధికారులు అతన్ని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.



ప్రభుత్వ కార్యాలయాల్లో లంచం లేకుండా పనులు జరగడం లేదనే భావన చాలా మందిలో ఉంది. నిజాయితీగా పనిచేసే ఉద్యోగులు ఉన్నప్పటికీ.. కొందరు అవినీతికి పాల్పడటం వల్ల వ్యవస్థకు చెడ్డపేరు వస్తోంది. తాజాగా... రాజన్న సిరిసిల్ల నీటిపారుదల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ లంచం తీసుకొని అతి తెలివి ప్రదర్శించాడు. లంచం తీసుకొని తప్పించుకునే ప్రయత్నం చేసినా.. అది బెడిసికొట్టింది. వివరాల్లోకి వెళితే.. హనుమకొండకు చెందిన ఒక కాంట్రాక్టర్ సిరిసిల్ల జిల్లాలో రూ.8 కోట్ల చెక్‌డ్యామ్ ప్రాజెక్ట్‌ను పూర్తి చేశాడు. అయితే పెండింగ్‌లో ఉన్న బిల్లుల కోసం అమరేందర్‌రెడ్డి లంచం అడిగాడు. గతంలోనే రూ.4 లక్షలు లంచం తీసుకున్న ఈఈ.. మిగిలిన రూ.50 లక్షల బిల్లు కోసం మరో రూ.75 వేలు డిమాండ్ చేశాడు.

అయితే, కథ ఇక్కడే ఊహించని మలుపు తిరిగింది. లంచం విషయం తెలుసుకున్న ఏసీబీ అధికారులు అతడ్ని పట్టుకునేం దుకు ఇంటికి వెళ్లారు. ఏసీబీ అధికారులు తన ఇంటికి వస్తున్నారని ముందే పసిగట్టిన అమరేం దర్‌రెడ్డి లంచం డబ్బును దాచే ప్రయత్నం చేశాడు. అతి తెలివి ఆలోచనతో ఆ డబ్బును తన చిన్న కుమారుడి టీషర్ట్‌లో చుట్టి ఎవరికీ కనిపించకుండా ఇంటి వెనుక వైపు విసిరివేశాడు. ఆ తర్వాత అమాయకంగా ఏమీ ఎరగనట్టు నటించాడు. కానీ ఆ విషయాన్ని పసిగట్టిన ఏసీబీ అధికారులు లంచం సొమ్మును స్వాధీనం చేసుకున్నారు. ఇంట్లో అమర్చిన సీసీ కెమెరాల్లో లంచం తీసుకున్న దృశ్యాలు రికార్డ య్యాయి. అమరేందర్‌రెడ్డిని అరెస్టు చేసిన ఏసీబీ అధికారులు కరీంనగర్ అనిశా కోర్టులో హాజరుపరచారు. కోర్టు అతడికి రిమాండ్ విధించింది. ఈ ఘటన అవినీతిపరులు ఎంత తెలివిగా తప్పించుకోవాలని ప్రయత్నించినా.. చట్టం తన పని తాను చేస్తుందని మరోసారి నిరూపించి ంది. ఇటీవల ఓ పోలీస్ అధికారి కూడా అతి తెలివిగా లంచం డబ్బులు తీసుకునే ప్రయత్నం చేశాడు. శామీర్‌పేట ఎస్సై ఎం.పరశురాం రూ.2.22 లక్షల లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కాడు. ఓ వ్యాపారిని తప్పుడు కేసుతో బెదిరించి డబ్బు డిమాండ్ చేశాడు. టేబుల్ పక్కనున్న చెత్త డబ్బాలో డబ్బు వేయమని చెప్పగా.. బాధితుడు వెళ్లగానే లెక్కిస్తుండగా పట్టుబడ్డాడు. లంచం సొత్తు స్వాధీనం చేసుకుని ఎస్సైని రిమాండ్‌కు తరలిం చారు. ఈ ఘటన పోలీసు శాఖలోని కొందరి అవినీతిని మరోసారి బయటపెట్టింది.

## ‘కశ్మీర్‌లో చిక్కుకుపోయాం.. మమ్మల్ని కాపాడండి..’

తెలంగాణ: భారత్-పాక్ సరిహద్దుల్లో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో శ్రీనగర్ ఎన్ఐటీలో చదువుతున్న తెలుగు విద్యార్థులు భయంతో వణికిపోతున్నారు. తమను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని మంత్రి బండి సంజయ్‌కు లేఖ రాశారు. వారి రిక్వెస్ట్ మేరకు బండి సంజయ్ 23 మంది విద్యార్థులను ఢిల్లీకి తరలించారు. కాగా, ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. సాయం కోసం కాల్ చేయాలని అధికారులు సూచించారు. కశ్మీర్‌లో టూరిస్టులపై ఉగ్రదాడి జరిగిన తర్వాత.. భారత్ ‘ఆపరేషన్ సిందూర్’ చేపట్టి సంగతి తెలిసిందే. పాక్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని 9 ప్రాంతాల్లోని ఉగ్రవాద శిబిరాలపై భారత సైన్యం మెరుపు దాడులు చేసింది. ఈ దాడుల్లో 100 మందికి పైగా ఉగ్రవాదులు హతమయ్యారు. దీనికి ప్రతిస్పందనగా.. పాకిస్తాన్ భారతీయ పౌరులు, సైన్యాన్ని లక్ష్యంగా చేసుకుని ప్రత్యక్ష దాడులకు పాల్పడుతోంది. అయితే.. భారత సైన్యం పాకిస్తాన్ దాడులను సమర్థవంతంగా తిప్పికొడుతూ వారికి దీటుగా బదులిస్తోంది. ఈ పరిణామాల వల్ల గత రెండు రోజులుగా ఇరు దేశాల మధ్య తీవ్రమైన ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.



ఈ ఉద్రిక్తతల నేపథ్యంలో శ్రీనగర్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో దాదాపు 300 మంది విద్యార్థులు ఉండగా.. వారిలో చాలా మంది తెలుగు రాష్ట్రాలకు చెందినవారు ఉన్నారు. సరిహద్దుల్లో బాంబుల శబ్దాలు వినిపిస్తుండటంతో భయాందోళనకు గురైన విద్యార్థులు, తమను వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని కోరుతూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌కు లేఖ రాశారు. వెంటనే స్పందించిన మంత్రి.. సంబంధిత జిల్లా కలెక్టర్, విశ్వవిద్యాలయ డీన్‌తో మాట్లాడి విద్యార్థులను సురక్షితంగా తరలించాలని ఆదేశించారు. దీంతో ఏపీ, తెలంగాణ, తమిళనాడు రాష్ట్రాలకు చెందిన 23 మంది విద్యార్థులను బస్సుల్లో శ్రీనగర్ నుంచి ఢిల్లీకి తరలించారు. అక్కడి నుండి వారు తమ స్వస్థలాలకు చేరుకోనున్నారు.



మరోవైపు.. యుద్ధ పరిస్థితుల నేపథ్యంలో ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో ఒక కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశారు. సరిహద్దుల్లో చిక్కుకున్న తెలంగాణ ప్రజలకు సహాయం అందించడం దీని ముఖ్య ఉద్దేశం. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. ఇప్పటివరకు 30 అత్యవసర కాల్‌లు వచ్చాయి. ఈ కంట్రోల్ రూమ్ ద్వారా 8 మందిని సురక్షితంగా రక్షించారు. సరిహద్దు రాష్ట్రాల్లో ఎవరైనా చిక్కుకుంటే ఈ లింకులో ఉన్న నెంబర్లకు కాల్ చేయాలని అధికారులు సూచిస్తున్నారు. ఎవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదని.. అందర్నీ సురక్షిత ప్రాంతాలకు తరలిస్తామని భరోసా ఇస్తున్నారు.

## ఫాస్టాగ్ లేకున్నా టోల్..

ఒకప్పుడు టోల్ ప్లాజాల వద్ద నగదు చెల్లింపుతో ఎంతో సమయం వృథా అయ్యేది. ఈ సమస్యకు పరిష్కారంగా 2019 డిసెంబర్ 15న కేంద్ర ప్రభుత్వం ఫాస్టాగ్ విధానాన్ని ప్రవేశపె ట్టింది. అయితే.. తాజాగా టోల్ వసూలును మరింత సులభతరం చేస్తూ.. శాటిలైట్ ఆధారిత టోల్ వసూలు విధానాన్ని అందుబాటులోకి తెచ్చారు. ఈ విధానంలో ఫాస్టాగ్ లేకున్నా.. వాహనం ఆగకుండానే టోల్ వసూలవుతుం ది.ఒకప్పుడు హైవే టోల్ ప్లాజాల వద్ద నగదు చెల్లింపు ప్రక్రియతో సమయం వృథా అయ్యేది. దీనివల్ల ప్రయాణికులకు తీవ్రమైన అసౌకర్యం కలిగేది. పండుగలు, ఇతర రద్దీ సమయాల్లో అయితే పరిస్థితి మరింత దారుణంగా ఉండేది. టోల్ చెల్లింపు ప్రక్రియ కోసం హైవేపై కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ అయ్యేది. ఈ సమస్యను అధిగమించడానికి కేంద్ర ప్రభుత్వం 2019 డిసెంబర్ 15న ఫాస్టాగ్ విధానాన్ని తప్పనిసరి చేసింది. రేడియో ఫ్రీక్వెన్సీ ఐడెంటిఫికేషన్ (%=ఖీ×ఐ%) టెక్నాలజీతో పనిచేసే ఫాస్టాగ్‌ల ద్వారా టోల్ ప్లాజాల వద్దకు వాహనం రాగానే.. ఆటోమేటిక్‌గా టోల్ రుసుము చెల్లించడం సాధ్యమైంది. ఇది కొంతమేరకు ట్రాఫిక్ రద్దీని తగ్గించినప్పటికీ, కొన్నిసార్లు సాంకేతిక సమస్యలు లేదా తగినంత బ్యాలెన్స్ లేకపోవడం వంటి కారణాల వల్ల వాహనాలు ఆగాల్సి వచ్చేది.



తాజాగా అందుబాటులోకి వచ్చిన శాటిలైట్ ఆధారిత టోల్ వసూలు విధానం ఈ సమస్యలకు మరింత మెరుగైన పరిష్కారాన్ని అందిస్తోంది. ఈ విధానంలో వాహనం టోల్ ప్లాజా వద్ద పూర్తిగా ఆగకుండానే.. అత్యాధునిక శాటిలైట్ టెక్నాలజీ ద్వారా నేరుగా బ్యాంకు ఖాతా నుండి లేదా అనుసంధానించబడిన ఇతర చెల్లింపు విధానాల ద్వారా టోల్ రుసుము ఆటోమేటిగ్‌గా వసూలు అవుతుంది. ప్రస్తుతం హైదరాబాద్- విజయవాడ జాతీయ రహదారిపైని కొన్ని టోల్ ప్లాజాల వద్ద ఈ విధానం విజయవంతంగా అమలవుతోంది. ఇది టోల్ గేట్ల వద్ద వాహనాల ఆగాల్సిన అవసరాన్ని పూర్తిగా తగ్గిస్తుంది. తద్వారా ట్రాఫిక్ రద్దీ లేకుండా వాహనదారులు సాఫీగా వెళ్లే ఛాన్సు దొరికింది. వాహనదారుల సమయాన్ని సైతం ఆదా చేస్తుంది. ఇక జాతీయ రహదారులపై ప్రయాణించే వాహనదారులు వారు ప్రయాణించిన దూరం మేరకే

**వాహనం టోల్ ప్లాజా వద్ద పూర్తిగా ఆగకుండానే.. అత్యాధునిక శాటిలైట్ టెక్నాలజీ ద్వారా నేరుగా బ్యాంకు ఖాతా నుండి లేదా అనుసంధానించబడిన ఇతర చెల్లింపు విధానాల ద్వారా టోల్ రుసుము ఆటోమేటిగ్‌గా వసూలు అవుతుంది. ప్రస్తుతం హైదరాబాద్- విజయవాడ జాతీయ రహదారిపైని కొన్ని టోల్ ప్లాజాల వద్ద ఈ విధానం విజయవంతంగా అమలవుతోంది.**

టోల్ చెల్లించేలా జీపీఎస్ ఆధారిత టోల్ వసూలు వ్యవస్థను తీసుకురావడానికి కేంద్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. ఈ నూతన విధానం అమలులోకి వస్తే.. టోల్ ప్లాజాల వద్ద ప్రస్తుతం ఉన్న ఫిక్స్‌డ్ ఛార్జీల విధానానికి స్వస్తి పలకవచ్చు. గతంలో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ఈ విషయాన్ని ప్రకటించారు. ఈ జీపీఎస్ ఆధారిత టోల్ వసూలు వ్యవస్థను పరీక్షించడానికి కేంద్ర ప్రభుత్వం ఢిల్లీలో ట్రయల్ రన్ నిర్వహించే యోచనలో ఉంది. ఈ ట్రయల్ రన్ విజయవంతమైతే.. దేశంలోని ఇతర జాతీయ రహదారులపై కూడా ఈ విధానాన్ని అమలు చేయడానికి మార్గం సుగమం అవుతుంది.

నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియాకి చెందిన ఒక అధికారి తెలిపిన వివరాల ప్రకారం.. త్వరలో హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై కూడా ఈ జీపీఎస్ ఆధారిత టోల్ వసూలు వ్యవస్థ ట్రయల్ రన్ నిర్వహించడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఈ జీపీఎస్ ఆధారిత విధానం ద్వారా వాహనం ఏ మార్గంలో ఎంత దూరం ప్రయాణించిందో జీపీఎస్ ట్రాకింగ్ ద్వారా తెలుసుకోవచ్చు. దీని ఆధారంగా.. వాహనదారుల బ్యాంకు ఖాతాల నుండి నేరుగా టోల్ రుసుమును వసూలు చేస్తారు.

## పాకిస్తాన్‌కు ఇస్లాం పేరు పలికే అర్హత లేదు

తెలంగాణ: ఇండియా-పాక్ ఉద్రిక్తతల వేళ ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ కీలక కామెంట్స్ చేశారు. పాకిస్తాన్ దాడి చేస్తే భారత్ ఏమాత్రం వెనక్కి తగ్గదని అన్నారు. అమాయకులను, చిన్న పిల్లలను చంపమని ఇస్లాం చెప్పలేదని.. వారిని చంపుతున్న పాకిస్తాన్‌కు ఇస్లాం పేరు పలికే అర్హత లేదన్నారు. ఈ విపత్కర పరిస్థితుల్లో అందరూ సైన్యానికి మద్దతు పలకాలని పిలుపునిచ్చారు.

భారత్-పాక్ సరిహద్దుల్లో ఉద్రిక పరిస్థితులు నెలకొన్నాయి. పాకిస్థాన్ రెచ్చగొట్టే చర్యలకు భారత్ దీటుగా స్పందిస్తోంది. ‘ఆపరేషన్ సిందూర్’ తర్వాత పాకిస్థాన్ డ్రోన్లు, క్షిపణులు, యుద్ధ విమానాలతో వరుసగా దాడులకు పాల్పడుతోంది. అయితే, భారత సైన్యం ఈ దాడులను సమర్థవంతంగా తిప్పికొడుతోంది. ప్రతీకారంగా భారత దళాలు పాకిస్తాన్‌లోని సైనిక స్థావరంతో పాటు ఉగ్రవాదుల లాంచ్ ప్యాడ్‌ను ధ్వంసం చేశాయి. పాక్ దాడులపై సైన్యం ఇవాళ ఉదయం మీడియా సమావేశం నిర్వహించింది.

కల్నల్ సోఫియా ఖురేషీ మాట్లాడుతూ.. పాక్ సరిహద్దు ప్రాంతాలతో పాటు భారత వైమానిక, సైనిక



స్థావరాలను లక్ష్యంగా చేసుకుని పాక్ దాడికి ప్రయత్నించిందని తెలిపారు. శ్రీనగర్, అవంతిపొర, పఠాన్‌కోట్ వైమానిక స్థావరాలపై జరిగిన దాడులను తిప్పికొట్టామని ఆమె స్పష్టం చేశారు. పాక్ యుద్ధ విమానాలు అనేకసార్లు భారత భూభాగంలోకి చొచ్చుకువచ్చాయని.. 24 చోట్ల ఫైటర్ జెట్‌లతో దాడికి ప్రయత్నించాయని ఆమె వెల్లడించారు. అంతేకాకుండా.. పాక్‌పై బాలిస్టిక్ క్షిపణులు కూడా ఉపయోగించినట్లు తెలిపారు. ఇలా పాక్ కవ్వింపు చర్యలకు పాల్పడుతున్న వేళ.. రాజకీయాలకు అతీతంగా కేంద్రం, సైన్యం చర్యలకు పార్టీలు మద్దతు ప్రకటిస్తున్నాయి. నేషన్ ఫస్ట్ నినాదంతో సైన్యానికి అండగా నిలుస్తున్నాయి. తాజాగా.. ఎంఐఎం పార్టీ అధ్యక్షుడు అసదుద్దీన్ ఓవైసీ కీలక కామెంట్స్ చేశారు. పాకిస్తాన్ తీరుపై తీవ్రస్థాయిలో ఫైరయ్యారు. అమాయకులను, చిన్నపిల్లలను చంపే పాకిస్తాన్‌కు ఇస్లాం పేరు పలికే అర్హత లేదని అన్నారు. పాక్ మాటిమాటికి మజాక్ చేస్తుందని.. పాకిస్తాన్ దాడి చేస్తే భారత్ వెనక్కి తగ్గదన్నారు. ఈ భూమ్మీదకు వచ్చాక.. చచ్చే వరకు ఈ భూమి కోసమే బ్రతకాలన్నారు.

‘అమాయకులను, చిన్న పిల్లలను చంపమని ఇస్లాం చెప్పలేదు. జవానులకు మద్దతుగా మనమందరం ఉండాలి. పాకిస్తాన్ మాటిమాటికి మజాక్ చేస్తుంది.. పాకిస్తాన్ దాడి చేస్తే భారత్ వెనక్కి తగ్గదు. అమాయకులను, చిన్నపిల్లలను చంపే పాకిస్తాన్‌కు ఇస్లాం పేరు పలికే అర్హత లేదు. అమ్మ కడుపులో నుండి ఈ భూమిపై పడినప్పుడు.. చచ్చే వరకు ఈ భూమి కోసమే బ్రతకాలి.’ అసదుద్దీన్ ఒవైసీ వ్యాఖ్యనించారు. యుద్ధం జరిగితే.. భారతదేశంలోని ముస్లింలు దేశం కోసం పోరాడటానికి సిద్ధంగా ఉంటారని ఇటీవల ఓవైసీ కామెంట్స్ చేశారు. మా దేశాన్ని రక్షించడానికి ఏదైనా చేస్తామన్నారు. పాకిస్తాన్ ఉగ్రవాదాన్ని ప్రోత్సహించడం మానుకోవాలని.. ఉగ్రవాదం ఏ దేశానికి మంచిది కాదని హితవు పలికారు.

## ఆపరేషన్ కగార్‌కు బ్రేక్.. వేలాది జవాన్లు వెనక్కి..!

తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లో మావోయిస్టుల ఏరివేత లక్ష్యంగా కొనసాగుతున్న ఆపరేషన్ కగార్‌కు తాత్కాలికంగా బ్రేక్ పడింది. ఇండియా- పాకిస్తాన్ సరిహద్దుల్లో నెలకొన్న తీవ్ర ఉద్రిక్తతల దృష్ట్యా కేంద్ర ప్రభుత్వం అత్యవసరంగా ఈ నిర్ణయం తీసుకుంది. మావోయిస్టుల కంచుకోటగా భావిస్తున్న కర్రెగుట్ట అటవీ ప్రాంతంలో విస్తృతంగా తనిఖీలు చేస్తున్న బలగాలను వెంటనే వెనక్కి రావాల్సిందిగా ఉన్నతాధికారులు ఆదేశించారు. తెలంగాణ సరిహద్దుల్లో వ్యూహాత్మకంగా మోహరించిన కోబ్రా ప్రత్యేక దళాల జవాన్లు వెంటనే తమ హెడ్ క్వార్టర్స్‌లో రిపోర్ట్ చేయాలని ఆదేశాలు అందాయి. దీంతో ములుగు జిల్లాలోని సున్నితమైన ప్రాంతాల నుంచి బలగాలు ఆపరేషన్ సిందూర్‌లో పాల్గొనడానికి హుటాహుటిన బయలుదేరుతున్నాయి.

## రాష్ట్రంలో మూడ్రోజుల పాటు వర్షాలు

తెలంగాణ: రాగల మూడు రోజులు తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. ఉష్ణోగ్రతలు 2-3 డిగ్రీలు తగ్గుతాయన్నారు. నేడు ఉరుములు, మెరుపులతో గంటకు 30-40 కి.మీ వేగంతో గాలులు వీస్తాయన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ హెచ్చరించింది. తెలంగాణలో ఎండల తీవ్రత రోజురోజుకూ ఎక్కువైపోతుంది. భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. మండుతున్న ఎండలు, తీవ్ర ఉక్కపోతతో ప్రజలు అల్లాడిపోతున్నారు. ఉదయం 11 గంటల తర్వాత కాలు బయట పెట్టేందుకు జంకుతున్నారు. చాలా ప్రాంతాల్లో మధ్యాహ్నం వేళల్లో రోడ్లు నిర్మానుష్యంగా మారుతున్నాయి. రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలు ప్రజల్ని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. రాష్ట్రంలోని పలు జిల్లాలకు మూడు రోజుల పాటు వర్షాలు కురుస్తాయని తెలిపింది. రాబోయే మూడు రోజులు తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ప్రస్తుతం దక్షిణ తెలంగాణ ప్రాంతం నుంచి రాయలసీమ, తమిళ నాడు మీదుగా గల్ఫ్ ఆఫ్ మన్నార్ వరకు ఉపరితల ద్రోణి కొనసాగుతోందన్నారు. ఇది సముద్ర మట్టం నుండి సుమారు 0.9 కిలో మీటర్ల ఎత్తు వరకు విస్తరించి ఉందని.. రాష్ట్రంలోని దక్షిణ ప్రాంత జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉంది. కొన్ని ప్రాంతాల్లో మోస్తరు వర్షాలు కూడా కురిసే ఛాన్స్ ఉన్నట్లు పేర్కొన్నారు.